PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 35, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, గురువారం - 26 - మార్చి - 2026 , వెల రూ.5/-

## ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు.. రేవంత్ రెడ్డిని ఎదిరించి పోరాటం చేస్తా : జీవన్ రెడ్డి

- ★రేవంత్ రెడ్డిని కూడా ఎదిరించి పోరాటం చేస్తానం
- ★ఈ 20 మాసాల్లో పోచారం ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలేంటో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు
- ★సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సొంత పార్లమెంట్ స్థానం సీట్లు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది
- ★వేం నరేందర్ రెడ్డి ఎవడు..ఆయన పార్టీకి చేసిన సేవ ఏంది..?
- ★తన అనుచరులు, మద్దతు దారులతో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ..



హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. పార్టీ కార్యకర్తల సమక్షంలో తన

## నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త : వైఎస్ జగన్

- యుద్ధం పేరు చెప్పి నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతున్నారని చంద్రబాబుపై విమర్శలు
- తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ నేతలతో వైఎస్ భేటీ
- ఇప్పుడు కొత్తగా కిరోసిన్ స్టౌవ్‌లు కొనుక్కోవాలా?
- చంద్రబాబు మాటలు కోటలు దాటుతున్నాయి
- మన హయాంలో 3 పోర్టులు ప్రభుత్వ రంగ పోర్టులు తీసుకు వచ్చాం
- జగన్ 2.0లో కార్యకర్తలకు 'పెద్దపీట' ఉంటుందని స్పష్టం



తాడేపల్లి : నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. యుద్ధం పేరు చెప్పి నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతున్నారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ నేతలతో వైఎస్ భేటీ అయ్యారు. ఈ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున, అద్దంకి నియోజకవర్గ ఇంఛార్జి డా.అశోక్ కుమార్‌తో పాటు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడారు. 'యుద్ధం పేరు చెప్పి వంటనూనె ధరలు లీటర్‌కు రూ.40 వరకు పెంచేశారు. పప్పుల ధర కిలోకి రూ.15లకు పైగా పెంచేశారు. బ్లాక్‌లో సిలిండర్లను రూ.2 వేలకు, రూ.3వేలకు అమ్ముతున్నారు. ఇప్పుడు కిరోసిన్ ఇస్తామంటున్నాడు. ఇప్పుడు కొత్తగా కిరోసిన్ స్టౌవ్‌లు కొనుక్కోవాలా?. మొక్కజొన్న, కోకో, శెనగ, అరటి, టమోటా పంటలకు ధర లేదు. చంద్రబాబు మాటలు కోటలు దాటుతున్నాయి. క్రెడిట్ దోపిడీ చేస్తున్నాడు.ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వ్యవహారంలోనూ చంద్రబాబుది క్రెడిట్ దోపిడీ చేస్తున్నారు. 2022లో దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్ నాతో సమావేశమయ్యారు. రూ.4,800 కోట్లు గ్రీన్‌కోలో పెట్టుబడులు పెట్టారు. ఎస్ఆర్ స్టీల్‌ను కొనుగోలు చేసి మన హయాంలో

## 'వందేమాతరం' పాడటం తప్పనిసరి కాదు సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



"దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు 'వందేమాతరం' పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ


## రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి - హరీశ్ రావు సవాల్



## పశ్చిమాసియా ఉద్రిక్తతలు వాస్తవాలు వివరించనున్న కేంద్రం..

### అమిత్ షా ఆధ్వర్యంలో కీలక భేటీ

పార్లమెంటులో పూర్తిస్థాయి చర్చ జరపాలని పట్టుబడుతున్న విపక్షాలు ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది



## బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శాసనసభలో గందరగోళం.. తప్పుచేస్తేనే క్షమాపణ చెబుతానన్న రాకేశ్ రెడ్డి



ఢిల్లీ: ఇప్పపువ్వు సారాకు ఇందిరమ్మ పేరు పెట్టవద్దంటూ బీజేపీ శాసనసభ్యుడు పైడి రాకేశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీలో గందరగోళం చెలరేగింది. బడ్జెట్ పద్దుల చర్చ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలపై మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పపువ్వు సారా అంశంపై శాసనసభలో చర్చ జరిగింది. సారా పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టవద్దని సూచించారు. ఇప్ప సారాకు ఇప్ప టకీలా లేదా మరేదైనా పేరు పెట్టాలని అన్నారు.

## అందుకే పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు: తెలంగాణ మంత్రి



- పెట్రోల్, డీజిల్ లభ్యత విషయంలో ప్రజలు అపోహలను నమ్మవద్దని కోరారు
- తెలంగాణ రాష్ట్రంలో 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు
- గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు.

# గ్రేటర్ పరిధిలో పెరగనున్న అసెంబ్లీ స్థానాలు

- 119 అసెంబ్లీ నియోజకవర్గాలు 183కి పెరగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు
- హైదరాబాద్‌తో పాటు సరిహద్దు జిల్లాల్లోనూ అసెంబ్లీ సెగ్మెంట్లు పెరగనున్నాయి
- రాబోయే ఎన్నికల నాటికి రాజధాని నగరంలో కొత్తగా 22 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పటుకానున్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన





హైదరాబాద్: రాబోయే ఎన్నికల నాటికి రాజధాని నగరం హైదరాబాద్, నగరాన్ని ఆనుకొని ఉన్న ఇరుగుపొరుగు జిల్లాల్లో కొత్తగా 22 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడనున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునరి?వభజన చేసేందుకు నిర్ణయించడంతోపాటు 50 శాతం స్థానాలను పెంచేందుకు కేంద్రం ఓకే చెప్పడంతో రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో 22 అసెంబ్లీ నియోజకవర్గాలు పెరగనున్నాయి. ఈ మేరకు కొత్త నేతలకు అవకాశాలు లభించనున్నాయి. శాసనసభా నియోజకవర్గాలు, లోక్‌సభ స్థానాలు 50 శాతం పెరగనుండటంతో వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుతమున్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలు 183కి పెరగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 2011 జనగణన మేరకు రాష్ట్రంలోని జనాభా దాదాపు 3.52 కోట్లు.

## తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం




హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. సభలో మంత్రి పొన్నం, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. ఇప్పపువ్వు సారా మంచిదే గానీ.. ఇందిరమ్మ పేరు పెట్టకండంటూ రాకేష్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, వాకిటి శ్రీహరి మండిపడ్డారు. రాకేష్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్

## ఏపీలో పర్యాటకానికి మహర్దశ.. కీలక ఆదేశాలిచ్చిన సీఎం చంద్రబాబు



- ఎకో మరియు టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలి: చంద్రబాబు
- పర్యాటకులకు 10 వేల హోం స్టేలు
- తిరుపతి, విశాఖ అమ్యూజ్మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్
- ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా ఆ ప్రాంతాలు
- ఏపీలో పర్యాటక అభివృద్ధి చెందేలా గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిపై ఏపీ సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

## కష్టపడి పని చేసేవారికి అవకాశాలు పుష్కలం



- విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలి
- 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047.
- ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు

## పుకార్లు నమ్మొద్దు.. ఇంధన కొరత లేదు: సీపీ సజ్జనార్



నగరంలో ఇంధన కొరత ఉందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి

ప్రజలు వాస్తవాలను గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

హైదరాబాద్: నగరంలో ఇంధన కొరత ఉందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ తెలిపారు. నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని.. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన సరఫరాపై తలెత్తిన అపోహల నేపథ్యంలో బుధవారం టీజీసీసీసీలో కలెక్టర్ హరిచందన,

# మధ్యాహ్న భోజన పథకం భోజనాలు విద్యార్థులు సంతృప్తికరంగా భుజించాలి

**- నాణ్యత విషయంలో ఒక చిన్న లోటు ఉన్నను చర్యలు తీసుకుంటాం**

**-- విద్యార్థిని, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి కొలుసు పార్థసారధి**



అమరావతి, నేటి శుభోదయ ::: ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల+1 మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విద్యార్థిని, విద్యార్థులతో కలిసిభోజనం చేశారు. భోజనం తింటూ విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠాలు ఏలా చెప్తున్నారు, భోజనం ఏలా ఉంటుందని, తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అకస్మికంగా తనిఖీలు చేశామని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించామని, విద్యార్థులు సంతృప్తి చెందారని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతో పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్న భోజన నాణ్యతను ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగ్గా పరిశీలించాలని ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. భోజన నాణ్యతలో ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గత ఐదేళ్లలో చేయలేని ఉపాధ్యాయులు భర్తీని కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే పూర్తి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధిపాము శారద, విద్యా కమిటీ చైర్మన్ కంచిర్ల అంజయ్య, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పల్లెలకు చేరని 'బి.టి' రోడ్డు

# ఐటీడీఏ ముట్టడి, గిరిజనుల గర్జన!




కూనవరం:- మార్చ్25: (నేటి శుభోదయం) జిల్లాలు మారినా.. పాలకులు మారినా.. మా రాతలు మాత్రం మారడం లేదు" అంటూ కూనవరం మండల గిరిజనులు నినదించారు. మండలంలోని రేపాక కాలనీ ఆర్ అండ్ బి రోడ్డు నుండి గండి కొత్తగూడెం, నల్లమామిడి గొంది గ్రామాలకు బి.టి. రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు.ఏళ్ల తరబడి అరణ్య రోదన గండి కొత్తగూడెం, నల్లమామిడి గొంది గ్రామాలకు వెళ్లేందుకు సరైన రహదారి లేక గిరిజనులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. అత్యవసర సమయంలో ఆసుపత్రికి వెళ్లాలన్నా, నిత్యావసరాల కోసం మండల కేంద్రానికి రావాలన్నా బురదమయమైన బాటలే దిక్కవుతున్నాయి. ఈ సమస్యపై ఐటీడీఏ అధికారులకు వినతి పత్రం అందజేసిన అనంతరం నాయకులు



ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.ధర్నాను ఉద్దేశించి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, సీసం సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ప్రతిసారి 'ప్రజా దర్బార్'లో వినతిపత్రం ఇచ్చినప్పుడు.. "ఎస్టిమేషన్ వేశాం, పై అధికారులకు పంపాం" అనే మూస సమాధానాలే వస్తున్నాయని వారు మండిపడ్డారు. జిల్లాల పునర్విభజన జరిగి కలెక్టర్లు, పీవోలు మారినా ఈ గ్రామాల రోడ్డు సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు."గర్భిణులు, రోగులను డోలీల్లో మోసుకెళ్లే పరిస్థితి ఇంకా ఉందంటే.. ఇదేనా గిరిజనులపై ప్రభుత్వానికి ఉన్న ప్రేమ?" అని వారు ప్రశ్నించారు.అనంతరం గిరిజన ప్రతినిధులు ఐటీడీఏ ఏపీవో రామతులసిని కలిసి మెమొరాండం అందజేశారు. తక్షణమే నిధులు మంజూరు చేసి బి.టి. రోడ్డు పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో ఐటీడీఏ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారుఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, సర్పంచ్ మడకం నాగమణి, మండల కమిటీ సభ్యులు తెల్లం తమ్మయ్య, సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, గ్రామస్తులు యు. కన్నయ్య, తొండ లక్ష్మణ్ మరియు పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు

## యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారులు



యాడికి మార్చి 25 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా ఇమునేజేషన్ అధికారి డాక్టర్ శశిభూషణ్ రెడ్డి యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేయడం జరిగినది. తనిఖీ లో భాగంగా వ్యాక్సినేషన్ నిల్వలు మరియు ఔట్ పేషెంట్ విభాగంలో ఆన్లైన్లో అబాతో కూడిన నమోదులను పరిశీలించడం జరిగినది. మరియు రికార్డులు ఈవెన్ సంబంధించినవి క్షేత్రస్థాయిలో శిశువులకు అందుతున్న టీకాల మరియు ఆన్లైన్ నమోదులు గురించి డాక్టర్ పరమేశ్వర్ ని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ఆసుపత్రి నందు కాన్పుల వార్డులో ఉన్న పురిటి బిడ్డలు ఆరోగ్య పరిస్థితిని వారి తల్లులను అడిగి తెలుసుకోవడం జరిగినది. డిఐఓ గా ఉన్న డాక్టర్ శశి భూషణ్ రెడ్డి కి ఇటీవలే పదోన్నతి పైన చిత్తూరు జిల్లా వైద్యాధికారిగా నియమింపడం కూడా జరిగినది. ఈ కార్యక్రమం నందు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి, సి హెచ్ ఓ జుబేదా, పిహెచ్ఎన్ శోభకుమారి, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడు, ఫార్మసిస్ట్ జ్యోతి మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొనడం జరిగినది....

## రైతులకు పంటలపై అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు



యాడికి మార్చి 25 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని యాడికి పొలాల్లో రైతులకు పంటలపై ఆత్మ వారి సౌజన్యంతో బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ పరిశోధన కేంద్రం రేకులకుంట నుంచి భూసార పరీక్ష శాస్త్రవేత్త వెంకటరమణ హాజరు కావడం జరిగింది. ఆయన ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో ఎల్ నినో ప్రభావం కారణంగా రైతులు ముందస్తుగా విత్తనం వేయడం , స్వల్ప కాలిక పంటలపై ఆసక్తి చూపాలని అలాగే భూసార పరీక్షలు తప్పకుండా చేయించుకొని దానికి అనుగుణంగా ఎరువులను వినియోగించినట్లయితే ఖర్చు తగ్గించుకోవచ్చు భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం లావణ్య హాజరై రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, వ్యవసాయ విస్తరణ అధికారి రజిత మరియు యాడికి,నిట్టూరు, కమలపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు....

# విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి.



వి.ఆర్.పురం, మార్చి25 (నేటి శుభోదయ ప్రతినిధి) వరరామచంద్రాపురం, మండలంబి.సి కాలనీ నివాసులమైన మేము,చేయు విజ్ఞప్తి ఏమనగా? మాకాలనీలో ప్రస్తుతం ఉన్న విద్యుత్ "ట్రాన్స్ఫార్మర్' 'సామర్థ్యం సరిపోకనో లేదాఇతర సాంకేతిక కారణాలవల్లనో, నెలకు రెండు,మూడు,సార్లు ఏదోఒక రిపేర్ వచ్చిపాడవుతోంది.దీనివల్ల అనేకఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. 1:నిరంతర విద్యుత్ అంతరాయం, ట్రాన్స్ఫార్మర్ పాడైనప్రతిసారీ మరమ్మత్తులు జరగడానికి రెండు మూడు రోజులు సమయం పడుతోంది.దీనివల్ల కాలనీ అంతా చీకటిలో ఉండాల్సి వస్తోంది. 2:విద్యార్థులఇబ్బందులు పరీక్షల సమయంలో విద్యుత్ లేకపోవడంతో విద్యార్థులు చదువుకోవడానికి చాలాఇబ్బంది పడుతున్నారు. 3:వృద్ధులు,పిల్లలు,ఉక్కపోత దోమలవల్ల రాత్రి సమయాల్లో చిన్నపిల్లలు,వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ సమస్యపైస్థానిక విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినప్పటికీ, తాత్కాలిక మరమ్మత్తులు మాత్రమే జరుగుతున్నాయి తప్ప శాశ్వత పరిష్కారం లభించడంలేదు ఈవిషయంలో అధికారులు,ప్రత్యేక శ్రద్ధవహించి, మాకాలనీకి కొత్త ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయాలని లేదా ఉన్న ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచి, మాకు నిరంతరవిద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని,బి.సి,కాలనీ వాసులు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

# లంచం కోసం ఎస్సై అరాచకం

**మహిళ మంగళసూత్రం తాకట్టు పెట్టించిన వైనం**

**2023లో చిత్తూరు జిల్లాలో ఘటన, తాజాగా వెలుగులోకి**

**మహిళ నుంచి లక్ష రూపాయలు డిమాండ్ చేసిన ఎస్సై నరసింహులు**

**తన వద్ద లేవని చెప్పడంతో మంగళసూత్రం తాకట్టు పెట్టి ఇవ్వాలన్న ఎస్సై**

**స్వయంగా తాకట్టు వ్యాపారి వద్దకు పంపి కుదువ పెట్టించిన వైనం**

**ఓ యువకుడిపై అక్రమంగా హత్యాయత్నం కేసు**

**అరాచకాలు వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారుల విచారణ**

**ఆరోపణలన్నీ నిజాలేనని తేలడంతో సస్పెన్షన్**




చిత్తూరు, నేటి శుభోదయ ::: లంచం కోసం మహిళ మంగళసూత్రాలు తాకట్టు పెట్టించిన చిత్తూరు జిల్లా ఎస్సైపై ప్రభుత్వం వేటేసింది. అయితే, ఈ ఘటన ఇప్పుడు జరిగింది కాదు, 2023లో గత ప్రభుత్వ హయాంలో జరిగింది. తాజాగా విషయం వెలుగులోకి రావడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. 2023 సెప్టెంబర్లో తన భార్య అదృశ్యమైనట్టు ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే, ఆ తర్వాతి రోజు పోలీస్ స్టేషన్కు వచ్చిన మహిళ తమ మధ్య కుటుంబ పరమైన వివాదాలు ఉన్నాయని, కాబట్టి భర్తకు దూరంగా ఉండాలని అనుకుంటున్నానని ఎస్సై నరసింహులుకు చెప్పింది. అయితే, అలా ఉండాలనుకుంటే తనకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేశాడు. తన వద్ద అంత డబ్బు లేదని చెప్పడంతో మెడలోని మంగళసూత్రం తాకట్టు పెట్టి ఇవ్వాలని కోరాడు. అంతేకాదు, తనకు తెలిసిన తాకట్టు వ్యాపారి వద్దకు పంపి మంగళసూత్రాన్ని కుదువ పెట్టించాడు. అప్పటికప్పుడు ఆమె ఫోన్ పే నుంచి రూ. 60 వేలు ట్రాన్స్ఫర్ చేయించుకున్నాడు. అయితే, విషయం బయటపడటంతో ఆ తర్వాత రామన్న అనే కానిస్టేబుల్ ద్వారా వడ్డీ సహా ఆమెకు నగదు తిరిగి ఇచ్చేశాడు.అలాగే, కమ్మపల్లెలో రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేని యువరాజులు నాయుడిని హత్యాయత్నం కేసులో ఇరికించేందుకు ఎస్సై నరసింహులు మరో వర్గం నుంచి రూ. 7 లక్షలు తీసుకున్నాడు. సాఫ్ట్వేర్ ఇంజినీర్ అయిన యువరాజులుపై కేసు నమోదు కావడంతో ఆయన అమెరికా వెళ్లే అవకాశం కోల్పోయాడు. దీంతో అతడు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. విచారణ జరిపి అతడు చెప్పింది నిజమేనని నిర్ధారించారు. అలాగే, మరో కేసులో రూ. 3 లక్షల విలువైన వెదురుకర్రలు దొంగిలించారని ఓ మహిళ ఫిర్యాదు చేయగా తప్పుడు కేసుగా పేర్కొంటూ దానిని మూసేశారు. తాజాగా, ఈ విషయాలన్నీ వెలుగులోకి రావడంతో అనంతపురం డీఐజీ షేముషీ బాజ్పేయి చౌడేపల్లె సీఐతో విచారణ జరిపించారు. ఈ సందర్భంగా ఆయనపై వచ్చిన ఆరోపణలన్నీ వాస్తవాలేనని నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేశారు. ఎస్సై నరసింహులు ప్రస్తుతం ఉమ్మడి కర్నూలు జిల్లా ఆస్పరి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నాడు

# ఒంటిమిట్టలో భక్తి వాతావరణంలో హరిద్రా ఘటనం

**- శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి శుభారంభం**

కడప, నేటి శుభోదయ ::: కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హరిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.



### ప్రాధాన్యం

హరిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు. అలాగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు.

### - కార్యక్రమం విధానం

ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనానంతరం హరిద్ర ఘటనం నిర్వహించారు. పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎ. ప్రశాంతి, డీఈ (ఎలక్ట్రికల్) సరస్వతి, పీఆర్ఓ ఎఫ్ఏసీ కుమారి నీలిమ, సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతు బాంధవుడు చంద్రబాబు

**సీఎం దూరదృష్టితో ఎడారి భూముల్లో కృష్ణా జలాల ప్రవాహం**

**బంగారు పంటలతో కళ కళ లాడుతున్న పచ్చని భూములు**

**నియోజవర్గం లో 193 చెరువులకు హంద్రీ నీవా ద్వారా నీటితో పుట్టపర్తి సస్య శ్యామలం**

**- ఆస్తి ప్రజల హక్కు**

**ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ**

**- రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుక్కపట్నం మండలంలో ఇంటింటిటా ప్రజలతో మమేకం అయిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి, బుక్కపట్నం, నేటి శుభోదయ ::: ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో ఎడారి ప్రాంతాల్లో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు పారుతున్నాయని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాల్లో హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి చెరువులను నింపిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదన్నారు. పుట్టపర్తి నియోజవర్గంలోని బుక్కపట్నం మండలం మారాల, సీకాయ కుంటపల్లి ,కృష్ణాపురం గ్రామాల్లో ఇంటింటా పర్యటించి కూటం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాలు ద్వారా ప్రజలకు తెలియజేశారు .రైతు బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని అభివర్ణించారు. వెనుకబడిన కరువు ప్రాంతంలో కృష్ణా జలాలు పారడంతో ఎడారి బీడు భూముల్లో బంగారు పంటలు సాగై ఆ పొలాలన్నీ పచ్చగా కళకళలాడుతున్నాయని తెలిపారు. రైతును ఆదుకోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రూ.20వేలు రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా ఒక కుటుంబానికి లక్ష నుంచి 1,50,000 వరకు సంక్షేమ లబ్ధి చేకూర్చినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. ఈరోజు ఉమ్మడి జిల్లాలో పేదలకు సేవ చేస్తున్న ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎఫ్సిఆర్ఏ మంజూరయ్యేలా ప్రత్యేక కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్ బాబుకు, కేంద్ర ప్రభుత్వ పెద్దలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మారాలలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కృష్ణాపురంలో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి ఆర్డీవో సువర్ణ . ఆస్తి ప్రజల హక్కు అని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కృష్ణాపురం గ్రామంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వ రాజ ముద్రకలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా 584 మంది రైతులకు పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో వైసిపి పెద్దల ఫోటోలను రైతుల పాస్ పుస్తకాలపై ముద్రించుకున్నారని గుర్తు చేశారు. మన ఆస్తిపై ఇతర పోటోలు కాకుండా మన ఆస్తి మనకే హక్కు ఉంటుందని ఇతరులకు ఎలాంటి హక్కులు ఉండవన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని,ఆస్తి మన హక్కు అని అన్ని హక్కులు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జీవితాంతం మనం గుర్తు పెట్టుకోవాలని కోరారు. అనంతరం కృష్ణాపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో ఖాసింబి కుటుంబానికి 5 లక్షల ప్రమాద బీమాను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల టిడిపి కన్వీనర్ మల్లిరెడ్డి ,కృష్ణాపురం సహకార అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు, గంగాధర్ ,అంజనప్ప ,రామానాయుడు ,హరి,కిష్టప్ప, దుర్గమప్ప, సూరి, తిప్పన్న ,నారాయణస్వామి, రవీంద్ర, సాయి వ్యవసాయాధికారి నటరాజ్ ,సచివాలయ సిబ్బంది కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామగిరి గ్రామంలో!..

**శ్రీసీతారాముల కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు!..**

**శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!..**



వి.ఆర్. పురం, మార్చి25(నేటి శుభోదయ ప్రతిధిని) పోలవరం జిల్లా శ్రీరామగిరి,లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంపవిత్ర గోదావరి, శబరి, సంఘంలో కొండపై కొలువైన శ్రీసీతారాములదేవాలయం,అద్భుతమైనదేవాలయంగా ఎంతో కీర్తి ప్రతిష్టలు పొందింది.శ్రీసీతారాముల కల్యాణమహోత్సవాలకు శ్రీకారం చుట్టింది.భక్తులు,శ్రీవారి సేవకులు,అర్చకులు,దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, శ్రీసీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన,గోటితో వలిసిన తలంబ్రాలు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ వాస్తావ్యులు,కళ్యాణం అప్పారావు,సిద్ధంచేసి అందించారు.ఈఅద్భుతమైన కళ్యాణవేడుక స్వస్తిశ్రీ పరాభనామ సంత్సర చైత్రశుద్ధ నవమి శుక్రవారం అనగా 27:03:2026న ఉదయం10 గంటల నుండి 12:30 గంటల అభిషిక్త్ (లగ్నంలో )ముహూర్తంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులు,దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,వివరించారు.అందరూ ఆహ్వానితులే!...

# మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే జె.సి.అష్మిత్ రెడ్డి



తాడిపత్రి మార్చి 25 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : పట్టణం అంజనేయమాన్యం నందు గల కేజీబీవీ బాలికల కళాశాలలో తాడపత్రి ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థినులతో భోజనం రుచి గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో భోజనం వండే కిచెన్ మరియు స్టార్ రూములు పరిశీలించి తాజా కాయగూరలు వాడాలని , పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా బాలికల వసతి గృహాన్ని కూడా సందర్శించిన అష్మిత్ రెడ్డి హాస్టల్ లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.

## దాసరి సతీష్ బాబు గృహప్రవేశానికి హాజరైన తోట



గోకవరం -నేటిసుబోదయ. :మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన సతీష్ కాంప్లెక్స్ అధినేత దాసరి సతీష్ బాబు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీలు పాల్గొన్నారు. అదేవిధంగా గోకవరం గ్రామానికి చెందిన పొట్టి బాబ్జి మనవరాలు వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను దీవించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

**బహుజన సమాజ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరరావు**



కాకినాడ జిల్లా, జగ్గంపేట మర్చి 25 నేటి శుభోదయ:జగ్గంపేట మండలం జగ్గంపేటలో బహుజన్ సమాజ్ పార్టీ ఆఫీసు నందు మాట్లాడుతూ ఇటీవల దళిత క్రైస్తవులపై వెలువడిన తాజా సుప్రీంకోర్టు తీర్పుపై తీవ్రంగా ఖండిస్తున్నాం భారత రాజ్యాంగం ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 25 నేరుగా ఉల్లంఘిస్తున్నది అని ఆయన అన్నారు ఆర్టికల్ 15 ప్రకారం మతం ఆధారంగా వివక్షత చూపరాదని అని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది అలాగే ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చని రాజ్యాంగంలో స్పష్టంగా తెలియజేస్తుంది ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి మతమార్పిడి చేసుకున్న కారణంగా ఆ వ్యక్తికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు మత స్వేచ్ఛను కుల హక్కులతో అనుసంధానం చేయడం సరైన పద్ధతి కాదు అని ఆయన తీవ్రంగా ఖండించారు ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం ఈ తీర్పును పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు చేయాలని ఆయన కోరారు అణగారిన వర్గాల హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని ఈ విషయంలో కేంద్రం మౌనం వహించకూడదని ఆయన అన్నారు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం మీద లభించే రక్షణ వారికి అందకపోవడం వారి భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆయన అన్నారు ఇక ఈ సమస్యపై సమగ్ర అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ కేజీ బాలకృష్ణ కమిటీ నివేదిక ఇంకా వెలువడవకపోవడం కూడా చాలా విచారించదగిన విషయం ఈ విచారణ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఆలస్యం చేస్తుంది ఇది ఒక పెద్ద కుట్రగా భావించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు అలాగైతే ప్రతి గ్రామాల్లోనూ నాయకులు క్రిస్మస్ వేడుకలలో పాల్గొని బైబిల్ లో వాక్యాలను చదువుతున్న నాయకులు అందరికీ కూడా ఈ తీర్పు వర్తిస్తుందని అన్నారు ఇటువంటి తీర్పులపై రాజ్యాంగాన్ని అనుసరించి దళితులు క్రిస్టియన్స్ సిక్కులు ముస్లిములు వీళ్ళందరి మనోభావాలు దెబ్బతీసే విధంగా కాకుండా అందరూ కి సరైన విధానంలో ఉండాలని ఈ తీర్పుపై సమగ్ర విచారణ కేంద్ర ప్రభుత్వం తీసుకుని దళిత క్రైస్తవులకు న్యాయం జరగాలని ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు అన్నారు

## పండు కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల, జక్కంపూడి.



గోకవరం- నేటిసుబోదయ.: మండల కేంద్రమైన గోకవరంగ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతు పండు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని బుధవారం జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, రాజనగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## పేదలకు విద్యా, వైద్యం అందేలా
## కృషి చెయ్యాలి బాపట్ల యంపిపి చిన్న పోతుల హరిబాబు



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 25 :గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన విద్యా, వైద్య సౌకర్యాలు కల్పన కోసం అధికారులు కృషి చెయ్యాలని యంపిపి చిన్న పోతుల హరిబాబు చెప్పారు.బుధవారం బాపట్ల మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పాఠశాల విద్యార్థుల కు చదువు తో పాటు, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు గురించి కూడా తెలపాలని ముఖ్యంగా మత్తు పదార్థాలకి, సెల్ ఫోన్ లకు బానిసలు కాకుండా చర్యలు తీసుకోవాలని హరిబాబు కోరారు.ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి అవసరాలు తీర్చడం తో పాటు ఎల్.పి.జి.గ్యాస్ కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి హరిబాబు అధికారులను కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన యంపిడివో బి.బాబురావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తో పాటు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు , ఏకీకృత కుటుంబ సర్వే లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.సర్వసభ్య సమావేశంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు కుర్రా రమాదేవి, షేక్ అప్సర,ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ నీటి భద్రత మనందరి లక్ష్యం




బాపట్ల నేటి శుభోదయ మార్చ్ 25 :ఎంపిడివో బాబురావు:- ప్రకృతి ప్రసాదించిన వరం నీరు, అలాంటి నీటిని భవిష్యత్ అవసరాల నిమిత్తం పొదుపు గా వాడుకోవాలని బాపట్ల యం.పి.డి.వో బి.బాబురావు చెప్పారు. గ్రామీణ నీటి భద్రత,ప్రజా భాగస్వామ్యం అనే అంశంపై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ లు , ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులకు జరిగిన శిక్షణా కార్యక్రమం లో యంపిడివో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ, ప్రతి కాలంలోనూ తగినంత, సురక్షితమైన నీరు అందుబాటులో ఉండటం,దీనికోసం వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుదల, నీటి పొదుపు చర్యలు మరియు జల్ జీవన్ మిషన్ వంటి పథకాల ద్వారా ఇంటింటికీ కుళాయి నీటిని అందించడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు కీలక భూమిక పోషించాలని బాబు రావు అన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ డిప్యూటీ యంపిడివో పల్నాటి శ్రీరాములు, కార్యాలయ పరిపాలన అధికారి చక్రధర్, రిసోర్స్ పర్సన్ షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

## ఘనంగా సుంకర వెంకట రమణ జన్మదిన వేడుకలు



గోకవరం-నేటిసుబోదయ.:మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన కాకినాడ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు కాపు సంఘాల అధ్యక్షులు, ఎస్ వి ఆర్ వ్యాపార సంస్థల అధినేత, సీనియర్ రాజకీయ నేత సుంకర వీర వెంకటరమణ 81వ జన్మదిన వేడుకలు వారి తనయులు గోకవరం మండలం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, పార్లమెంట్ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీలు పాల్గొని కేకు కట్ చేసి నాయకులు కార్యకర్తలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట రమణ గారు వారి కుటుంబం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ఉన్నత పదవులు పొందాలని మనసారా దీవిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ కనక దుర్గమ్మ వారికి వైభవంగా పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు



విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- శ్రీ కనక దుర్గమ్మ వారి సన్నిధిలో ఏడవ రోజు పుష్పార్చన అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. లోకపావని అయిన దుర్గమ్మ తల్లిని సేవించుకునే ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జూా), స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కలెక్టర్ వి.కె. శీనానాయక్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఆధ్యాత్మిక స్ఫూర్తితో పాల్గొన్నారు. ఈ విశేష పుష్పార్చనలో అమ్మవారికి ప్రీతిపాత్రమైన తామర పూలు, గన్నేరు పూలు, మరువం, సన్న జాజులు, ఎర్ర మందారాలు, ఇతర సుగంధభరిత పుష్పాలతో అమ్మవారిని అర్చించడం భక్తులకు కనువిందుగా నిలిచింది. ఆలయ ప్రాంగణం మొత్తం దివ్యమైన సుగంధాలతో, వేద మంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, దర్శన ఏర్పాట్లను చైర్మన్, ఈవో పర్యవేక్షించి, అమ్మవారి కృపాకటాక్షాలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు.

## నిత్యాన్నదాన పథకానికి, ఉచిత ప్రసాద
## పథకానికి విరాళం అందజేత



విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి ఒకే కుటుంబంలోని ముదునూరుకు చెందిన యలమంచిలి రంగారావు 1,40,000/- రూపాయల విరాళాన్ని, యలమంచిలి సీతా మహాలక్ష్మి ఉచిత ప్రసాదము పంపిణీ పథకానికి రూ. 1,35,000/- రూపాయల విరాళాన్ని సంబంధిత ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## వాటర్ ట్యాంక్ త్వరగా పూర్తి చేసి ప్రజలకు
## అందుబాటులోకి తీసుకురావాలి

**: విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- వాటర్ ట్యాంక్ త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా లబ్బీపేట, ఏలూరు రోడ్డు, గుణదల, మహానాడు రోడ్డు, ఆయుష్ హాస్పిటల్ రోడ్, పటమట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహానాడు రోడ్డు గల కనకదుర్గ నగర్ లో జరుగుతున్న వాటర్ ట్యాంక్ నిర్మాణపనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. డెంటల్ కాలేజ్ రోడ్డు గుణదల లో గల మరుగుదొడ్లను పరిశీలించి అందులో ఉన్న మరమ్మతులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. నగరంలో అన్ని మరుగుదొడ్లు ఎటువంటి మరమ్మతులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఏవైనా మరమ్మతులు ఉన్నచో వెంటనే వాటిని పూర్తిచేయాలని అన్నారు. హై టెన్షన్ లైన్ రోడ్లో పర్యటించి ఆ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పటమట లో గల అన్నా క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆహారంలో నాణ్యత, త్రాగునీరు, వాడుకనీరు సరఫరా, పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. అన్న క్యాంటీన్లో ఆహారం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ వారు కల్పించే అన్ని సౌకర్యాలలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చూస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె. అర్జునరావు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జీ. సామ్రాజ్యం, గోపాలకృష్ణ, ప్రభాకర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 71లక్షలతో కూనపరాజుపర్వలో సీసీ రోడ్లు
## ప్రారంభించిన వసంత కృష్ణప్రసాద్



విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- మైలవరం నియోజకవర్గంలో రూ.32.92కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామని, కూటమి ప్రభుత్వ పాలనలో పల్లెలు ప్రగతి బాట పడుతున్నాయని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. పల్లెపండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా రెడ్డిగూడెం మండలంలోని కూనపరాజుపర్వలో రూ.71 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారులను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూనపరాజుపర్వ గ్రామంలో 1.5 కోట్లతో పనులు పూర్తి చేసిన గ్రామ నాయకత్వాన్ని అభినందించారు. ఇక్కడ బీసీ ఏరియాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం టెండర్ దశకు వచ్చిందన్నారు. కూనపరాజుపర్వ గ్రామాభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇచ్చి మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. గ్రామ నాయకత్వం రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా ఉంటూ, గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ పర్వతాలను అధిరోహించినట్లే, ఒక్కో అభివృద్ధి పని పూర్తి చేస్తూ గ్రామాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామన్నారు. అలానే మైలవరం నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ కింద రూ.15.50 కోట్లు మంజూరు చేశామన్నారు. సీఎం చంద్రబాబు, ప్రభుత్వ పెద్దలు చెప్పిన విధంగా అనారోగ్య బాధితులకు రాజకీయాలకు అతీతంగా ఆర్థికసాయం అందజేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు స్పష్టం చేశారు. పల్లెపండుగకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఏపీకి భారీగా పెట్టుబడులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. దీనివల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. విభజించబడిన ఏపీ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా పరిపాలన ఉందన్నారు.ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు కృషితో ఏపీకి జల్ జీవన్ పథకం 2.0 కింద రూ.11,500 కోట్లు కేంద్రం కేటాయించినట్లు వెల్లడించారు. 2028 డిసెంబర్ నాటికి 'హర్ ఘర్ జల్' సాకారం చేసేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఓయూ చేసుకున్నాయన్నారు. జల్ జీవన్ మిషన్ 2.0 ద్వారా 2028 నాటికి రాష్ట్రంలోని అన్ని ఇళ్లకు తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేయడం లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా అటకెక్కించిందన్నారు. ఈ పథకాన్ని మైలవరం నియోజకవర్గంలో పూర్తిగా సద్వినియోగం చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరిలో వైభవంగా శ్రీసీతారాములకళ్యాణ ఏర్పాట్లు

**పనులను పర్యవేక్షించిన అధికారులు,ప్రజా ప్రతినిధులు!..**



వి.ఆర్.పురం,మార్చి25(నేటి శుభోదయ ప్రతినిధి)ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరామగిరిలోఈనెల 27 శుక్రవారం జరగనున్న శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు వేగవంతమయ్యాయి.ఈ వేడుకను అత్యంతవైభవంగా నిర్వహించేందుకు, శ్రీరామగిరి దేవాలయకమిటీ సభ్యులు, ప్రభుత్వఅధికారులు మరియు స్థానిక నాయకులుసమన్వయంతో కసరత్తుచేస్తున్నారు. బుధవారం ఆలయప్రాంగణాన్ని సందర్శించినబృందం, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై క్షేత్రస్థాయిలో చర్చించారు.కళ్యాణ వేదికఅలంకరణ,భక్తులకోసం చలువపందిళ్లు,తాగునీరు మరియు క్యూ లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు.ప్రధానాంశాలు:క్షేత్రస్థాయి పరిశీలన ఆలయ కమిటీ సభ్యులు మరియు అధికారులు కలిసి పనుల పురోగతిని సమీక్షించారు.సౌకర్యాల కల్పన ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులుకలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.సమన్వయం: ఉత్సవం ప్రశాంతంగా,భక్తిశ్రద్ధలతో జరిగేలా చూడాలనికమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,స్థానిక ప్రభుత్వ అధికారులు మరియు ప్రముఖ రాజకీయనాయకులు పాల్గొని తమ సూచనలను అందించారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశంఉండటంతో, అందుకుతగ్గట్టుగా!కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.



## కొండపల్లి మున్సిపాలిటీలో
## పేరుకుపోయిన చెత్తాచెదారంతో ప్రజలకు ఇక్కట్లు



విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- ఇబ్రహీంపట్నం, వార్డుల్లో కనిపించని పారిశుద్ధ కార్మికులు నూతన కమిషనర్ రాకతో వార్డుల వైపు కన్నెత్తి చూడకపోవడంతో వార్డుల్లో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి చెత్తడంపు యార్డు తరహాలో కనిపిస్తున్నాయి. సుమారుగా పది రోజుల నుంచి చెత్త ఎత్తడం లేదు అని సిబ్బందిని అడుగుతున్న ప్రజలకు, సిబ్బంది పొంతనలేని సమాధానాలు ఇస్తున్నారని ఆవేదన చెందుతున్న ప్రజలు. పారిశుద్ధ కార్మికుల కొరతతో సరైన పారిశుద్ధం మేము చేయలేకపోతున్నాం అని సిబ్బంది అంటున్నట్టు సమాచారం. తక్షణమే అన్ని వార్డుల్లో పారిశుద్ధంపై దృష్టి సారించాలని కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ ను వేడుకుంటున్న కొండపల్లి మున్సిపాలిటీ ప్రజలు.

## శ్రీ జగన్మాతను దర్శించుకున్న "బైకర్" చిత్రం యూనిట్ సభ్యులు



విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- హీరో శర్వానంద్ తన తాజా చిత్రం "బైకర్" ప్రమోషన్స్‌లో భాగంగా బుధవారం శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఏప్రిల్ 3న విడుదల కానున్న "బైకర్" సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు శర్వానంద్ తెలిపారు. శర్వానంద్‌తో పాటు హీరోయిన్ మాళవిక నాయర్, చిత్ర యూనిట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ వ్యర్థాలతో సంపద సృష్టించేందుకు సి అండ్ డి ప్లాంట్

**: విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- నగరంలోని నిర్మాణ వ్యర్థాలతో సంపదను సృష్టించేందుకు సిఎన్డి ప్లాంట్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం సాయంత్రం తన పర్యటనలో భాగంగా అజిత్ సింగ్ నగర్ లో గల గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లోని సి అండ్ డి ప్లాంట్ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నిర్మాణ వ్యర్థాలు ఎక్కడున్నా సరే వాటిని అజిత్ సింగ్ నగర్ లో గల గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లోకి తరలించి, అక్కడున్న సిఎన్డి ప్లాంట్ని ఉపయోగించి నిర్మాణ వ్యర్థాలతో పాదచర్ల కోసం వేసే పేపర్ బ్లాక్స్, సిమెంట్ ఇటుకలు తయారుచేసి విజయవాడ నగరపాలక సంస్థ చేసే అభివృద్ధి పనుల్లో ఉపయోగించాలని, ప్రజలకు కావాలన్నా విజయవాడ

## పంచాయతీ వేలాల్లో భారీగా తగ్గిన ఆదాయము.


**పంచాయితీకి 1,67,000 నష్టం.**



నేటి శుభోదయ వెలుగోడు:: నంద్యాల జిల్లా ప్రతినిధి : వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కి బుధవారం జరిగిన మార్కెట్ వేలాల్లో గత ఏడాది కంటే, ఈ ఏడాది భారీగా ఆదాయం తగ్గింది. దాదాపు లక్ష 67 వేల రూపాయలు గ్రామపంచాయతీ ఆదాయము కోల్పోయినట్లు స్పష్టమైంది. మార్కెట్ వేలాల్లో పాల్గొన్న డిపాజిట్ దారులు సిండికేట్ కావడంతో గ్రామ పంచాయతీ ఆదాయానికి భారీగా గండి పడింది.గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో బుధవారం మార్కెట్ వేలాలు గ్రామ కార్యనిర్వహణ అధికారి నరేంద్ర ఆధ్వర్యంలో జరిగాయి. సంత మార్కెట్ గత ఏడాది 5,79,000 వేలంలో ఆదాయం రాగా, ఈ ఏడాది నాలుగు లక్షల 84,500 మాత్రమే వేలం పలికింది. బస్టాండుకు జరిగిన వేలాల్లో గత ఏడాది 4,81,000 వేలం పలుకగా , ఈ ఏడాది 4,51,000 మాత్రమే వేలాల్లో వచ్చింది. జంతు కబేలా గత ఏడాది 2,13,000 వేలం పలుకగా , ఈ ఏడాది 1,70,500 మాత్రమే వేలాల్లో పలికింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జై పాల్, డిప్యూటీ ఎంపీడీవో మురారి , గ్రామపంచాయతీ సిబ్బంది ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## టీవీ5 హిందూ ధర్మ పంచాంగాన్ని ఆవిష్కరించిన

**తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యులు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.**



గోకవరం-నేటిసుబోదయ.:యుగాలు తరాలు మారినా ప్రపంచానికి హిందూ ధర్మమే దిక్సూచిగా నిలుస్తుందని జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆధునిక కాలంలో టెక్నాలజీ ఎంత ప్రభావితం చేసినా సృష్టికి అసలు మూలం హిందూ ధర్మమేనని పేర్కొన్నారు. ఉగాదిని పురస్కరించుకుని బుధవారం గోకవరం గ్రామ దేవతగా ప్రసిద్ధి చెందిన శ్రీ మాతృశ్రీ గుబ్బలమ్మ అమ్మవారి ఆలయ సన్నిధిలో టీవీ5 హిందూ ధర్మ పంచాంగాన్ని తన చేతులు మీదుగా ఆవిష్కరించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ: టీవీ5, హిందూ ధర్మం ఛానల్లు హిందూమత ప్రచారంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ, ధర్మం పరిరక్షణ కోసం మరి ఎంతో కట్టుబడి పనిచేయడాన్ని తాను ఎంతగానో అభినందిస్తున్నానన్నారు. ముఖ్యంగా టీవీ5 ఛానల్ అధినేత బి.ఆర్ నాయుడు నేతృత్వంలో దినదిన అభివృద్ధి చెందుతూ, ప్రపంచానికి వాస్తవాలను వెలికి తీయడంతో పాటు ,హిందూ ధర్మ ప్రచారంలో ఈ సమాజానికి టీవీ5 ఛానల్ చేస్తున్న సేవలు ఎనలేనిదని కొనియాడారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా ప్రత్యేకించి పరాభవ నామ సంవత్సర 2026-28 ఉగాది పంచాంగాన్ని ముద్రించడం శుభదాయకమిని బ్రాహ్మణులు చెబితే తప్ప ముహూర్తాలు తెలియని వారికి పంచాంగం అర్థమయ్యే విధంగా మాసాల వారీగా ప్రచురించడం జరుగుతుందన్నారు.

## నంద్యాలలో జాబ్ మేళా ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్



నేటి శుభోదయ నంద్యాల మార్చి 25 :నంద్యాల జిల్లా ప్రతినిధి :నంద్యాల ఎన్టీఆర్ షాది ఖానా లో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.. గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతకి , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని ఫయాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 13 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 900 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు .ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా నైపుణ్యాభివృద్ధి ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి, 6 వ వార్డు టిడిపి ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## కోనప్పలపాడు గ్రామంలో బాలుడు మిస్సింగ్



యాడికి మార్చి 25 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలోని కోనప్పలపాడు గ్రామంలో బాలుడు మిస్సింగ్ కలకలం రేపింది. ఉదయం సంతోషంగా బడికి వెళ్లిన చిన్నారి మధ్యాహ్నం బడి బస్సు దిగిన వెంటనే గుర్తు తెలియని వ్యక్తి కిడ్నాప్ చేశాడనే విషయం గ్రామంలో దావానలంలా వ్యాపించింది. ఉప్పలపాడు గ్రామానికి చెందిన బోయ గోవింద్ కుమారుడు హేమచంద్ర (5 సం") బుధవారం ఉదయం యాడికి మండలంలోని వాగ్దేవి హై స్కూల్ కు వెళ్లి మధ్యాహ్నం బడి బస్సులో ఉప్పలపాడు గ్రామానికి రావడం జరిగిందని తోటి విద్యార్థులు తెలిపారు. ఇంటికి వెళ్లే మార్గంలో ఎవరో అగంతకుడు బైక్ లో వచ్చి బాలుడిని అపహరించాడని స్థానికులు చర్చించుకున్నారు. యాడికి సీఐ శ్రీనివాసులు గ్రామానికి వచ్చి స్థానికులను విచారించి వివరాలు సేకరించారు. బాలుడు మిస్సింగ్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మున్సిపాలిటీ ఏడవ వార్డు ఇందిరమ్మ లేఅవుట్ పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చినారు కానీ మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం



నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి : ఎమ్మెల్యే గారు ఎంపీ గారు మున్సిపాలిటీ డబ్బులు లేకుంటే స్పెషల్ గ్రాండ్ రిలీజ్ చేసి మౌలిక సౌకర్యాలు కల్పించండి... సిపిఐ పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ నగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేశమ్మ గుడి దగ్గర ఉన్న ఇందిరమ్మ లే అవుట్ 7 వార్డుని పరిశీలించిన సిపిఐ పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కాలనీ ఏర్పాటు చేస్తే అక్కడ పేదలకు ఇస్తున్న ఇంటి స్థలాలకు సంబంధించి గాని వారికి రోడ్లు డ్రైనేజీ కాలువలు వీధిలైట్లు తాగునీటి సౌకర్యాలు కల్పించి ఆ గ్రామ జనాభా ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు ఇంటి స్థలాలు పంచడంతోపాటు ఆ కాలనీ కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. కానీ దురదృష్టం ఏమంటే లేఔట్ ఏర్పాటుచేసి ఇంటి స్థలాలు ఇచ్చి మౌలిక వసతులైన రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నగిరి ఎమ్మెల్యే స్పందించి మున్సిపాలిటీలో డబ్బులు లేకపోయినా స్పెషల్ గ్రాండ్ రిలీజ్ చేసి సిమెంట్ రోడ్లు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికి 15 సంవత్సరాలు వస్తున్న కనీసం వీధిలో రోడ్లు కూడా వేయకుండా డ్రైనేజీ లేకుండా ఉండటం ఆశ్చర్యకరంగా ఉంది. కావున ఇప్పటికైనా కలెక్టర్ గారు స్పందించి అదేవిధంగా ఎమ్మెల్యే గారు ఎంపీ గారు చొరవ తీసుకొని మున్సిపాలిటీలో డబ్బు లేకపోయినా మీరు స్పెషల్ గ్రాండ్ రిలీజ్ చేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు మున్సిపల్ అధికారులు కూడా చొరవ తీసుకొని వారికి హౌస్ టాక్స్ ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి శివారెడ్డి 7 కమిటీ సభ్యులు హేమలత నిర్మల భారతి గజలక్ష్మి అమ్ములు సెల్వం పాల్గొన్న వార్డు సభ్యులు

## శ్రీరంగపట్నం మేజర్ పంచాయతీ సర్పంచి బరిలో 'సూరిశెట్టి మహేష్'



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కోరుకొండ మండలం శ్రీరంగపట్నం రాజకీయాలు వేడెక్కాయి. గ్రామాభివృద్ధే ధ్యేయంగా సీనియర్ నాయకుడు సూరిశెట్టి మహేష్ సర్పంచి అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. బుధవారం తన మద్దతుదారులతో కలిసి ఆయన ఈ నిర్ణయాన్ని వెల్లడించారు.మార్పు కోసమే ఈ అడుగు..గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల మెరుగుదల మరియు ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తన లక్ష్యమని మహేష్ పేర్కొన్నారు. మహేష్ బరిలోకి దిగడంతో గ్రామంలోని యువత, మహిళలు మరియు పెద్దల నుంచి విశేష స్పందన లభిస్తోంది.గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం.స్థానిక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు.పారదర్శక పాలన: అవినీతి రహిత పంచాయతీగా తీర్చిదిద్దడం, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటం తన లక్ష్యం అని మహేష్ వెల్లడించారు. అదేవిధంగా కూటమి నాయకులు పెద్దలు ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు.

## పంట పొలాలపై ఏనుగుల బీభత్సం



పులిచెర్ల, మార్చి 25,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లి పరిసర ప్రాంతాలలో మంగళవారం రాత్రి ఏనుగులు పంట పొలాలపై బీభత్సం సృష్టించాయి. రైతులు సాగుచేసిన పలు పంటలను ధ్వంసం చేశాయి. రైతు ఆనంద మామిడి, కొబ్బరి చెట్లను ధ్వంసం చేసి తీవ్రంగా నష్టపరిచాయి. ఈ ప్రాంతంలో రెండు నెలలుగా ఏనుగులు రాకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు అయితే గత రెండు రోజులుగా మళ్లీ ఏనుగులు ఈ ప్రాంతానికి చేరుకుని పంటలను ధ్వంసం చేస్తున్నాయి రైతులు ఎంతో కష్టపడి అధిక వ్యయంతో పంటలు సాగు చేయడం ఏనుగులు ధ్వంసం చేయడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు ప్రభుత్వం పంటలకు నష్టపరిహారం సకాలంలో ఇవ్వకపోవడం ఇచ్చిన పరిహారం తక్కువగా ఉండటంతో రైతులు దిక్కుతోచని స్థితికి గురవుతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు. ఏనుగుల దాడుల నుంచి పంటలను రక్షించాలని రైతులు కోరుతున్నారు.

## ఆంధ్ర ప్రదేశ్‌లో 1.14 లక్షల ఇళ్లపై సౌర పలకలు ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్నకు కేంద్రం సమాధానం




విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన' (పీఎంఎస్‌జీ : ఎంబీవై ) పథకం ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశిస్తోంది. పథకం వేగంగా అమలు జరుగుతోంది. ఈ విషయాన్ని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ లోక్ సభలో వెల్లడించారు. 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన' పథకం పురోగతిపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో పాటుగా పలువురు ఎంపీలు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన' (పీఎంఎస్‌జీ : ఎంబీవై ) పథకం ద్వారా దేశవ్యాప్తంగా 32 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 66.48 లక్షల దరఖాస్తులు రాగా, 26.20 లక్షల ఇన్‌స్టాలేషన్లు పూర్తయ్యాయని దీనివల్ల మొత్తం 32,40,068 కుటుంబాలు ప్రయోజనం పొందాయని తెలిపారు. ఈ పథకం అమలుకు కేంద్రం ఇప్పటివరకు రూ. 17,967.46 కోట్ల సబ్సిడీని విడుదల చేసిందని మంత్రి పేర్కొన్నారు . అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పటివరకు 1,14,313 గృహాలపై సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు మంత్రి శ్రీపాద్ యశో నాయక్ తెలిపారు.2024 ఫిబ్రవరి నుంచి ఆంధ్రప్రదేశ్‌లో 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన' పథకం ప్రారంభమైందని, పథకం ప్రారంభం నుంచి విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు . ఈ పథకం కింద దేశ వ్యాప్తంగా 32,40,068 దరఖాస్తులు రాగా రాష్ట్రంలో మొత్తం 14,72,814 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. వీటిలో 1,14,313 దరఖాస్తులకు సంబంధించి ఇన్‌స్టాలేషన్లు ఇప్పటికే పూర్తయినట్లు మంత్రి తెలిపారు. తద్వారా 1,17,453 కుటుంబాలకు రాష్ట్రంలో లబ్ధి చేకూరిందనీ, ఈ పథకం కింద లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 734.97 కోట్లను ఆర్థిక సహాయం (సబ్సిడీ) రూపంలో ఈ ఏడాది మార్చి 20 నాటికి నేరుగా పంపిణీ చేసిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన' పథకం అమలు పురోగతిని జిల్లాల వారీగా పరిశీలిస్తే.పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా 1,62,506 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. సోలార్ పలకల ఏర్పాటులో గుంటూరు జిల్లా 7,767 యూనిట్లతో అగ్రస్థానంలో ఉందన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఏలూరు (7,341), కాకినాడ (6,878), కృష్ణా (6,871), విశాఖపట్నం (6,208) జిల్లాలు ఉన్నాయన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అతి తక్కువగా 62 యూనిట్లు మాత్రమే ఏర్పాటయ్యాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,508 మంది రిజిస్టర్డ్ వెండర్లు సోలార్ పలకల ఏర్పాటు సేవలు అందిస్తున్నారని మంత్రి వివరించారు. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో 'మోడల్ సోలార్ గ్రామాల'ను ప్రకటించినట్లు మంత్రి తెలిపారు. అనకాపల్లి జిల్లా బయ్యవరం, కాకినాడ జిల్లా తిమ్మాపురం, శ్రీకాకుళం జిల్లాలో అంపోలు, తూర్పు గోదావరి జిల్లాలో మలకపల్లి, కోనసీమ జిల్లాలో వానపల్లి, విజయనగరంలో బొద్దం, పశ్చిమ గోదావరి జిల్లాలో ఆలంపూర్, విశాఖపట్నంలో ఆర్. తాళ్లవలస, పార్వతీపురం మన్యంలో నరిపురం, ఏలూరుజిల్లాలో తాడికలపూడి, అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు, కర్నూలు జిల్లాలో పెద్దహరివాణం గ్రామాలను మోడల్ సోలార్ గ్రామలుగా ప్రకటించడం జరిగిందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి విషయానికొస్తే.ఒక కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ ద్వారా రోజుకు సగటున నాలుగు యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మంత్రి వివరించారు . రాష్ట్రంలో మెజారిటీ గృహాల్లో నెట్-మీటరింగ్ విధానం అమలులో ఉందని, కొన్ని చోట్ల స్మార్ట్ మీటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు .

## నిరాధర వార్త రాసిన 'సాక్షి' దినపత్రికపై ఎంపీ కేశినేని చిన్ని ఫిర్యాదు



విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- విజయవాడ పోలీస్ కమిషనర్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, పీఆర్‌జీఐ లకు లిఖిత పూర్వక ఫిర్యాదులు రాజకీయంగా ఎదిరించలేక వైసీపీ రోత పత్రిక సాక్షి ఇప్పుడు దుష్ప్రచారానికి దిగిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని ) మండిపడ్డారు. సాక్షి పత్రికలో ప్రచురితమైన తప్పుడు కథనం వెనుక స్పష్టమైన రాజకీయ అజెండా ఉందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. "ప్రజల మద్దతుతో గెలవలేక, అబద్ధాలతో మాయ చేయాలని చూస్తున్నారు.ఇది ప్రజాస్వామ్యంపై దాడి" అని ఆయన ఘాటుగా స్పందించారు. తాను ఎమ్మెల్యే అనుచరుల ఫోన్ కాల్ డేటా వివరాలు సేకరించి పర్యవేక్షిస్తున్నానని ప్రచారం చేయడం పూర్తిగా అబద్ధమని, ఇది ప్రజల్లో భయాందోళనలు సృష్టించడానికి చేసిన కుట్ర అని ఆయన పేర్కొన్నారు. "నిజం లేని వార్తలు సృష్టించి, ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు" అని విమర్శించారు. కూటమి విచ్ఛిన్నం చేయడానికి లోతైన కుట్రలో భాగంగా వైసీపీ కరపత్రం సాక్షి ప్రయత్నాలు మొదలు పెట్టిందని ఈ ఘటనలో పాల్గొన్న సాక్షి సంస్థ మాత్రమే కాకుండా, ఈ కుట్ర వెనుక ఉన్న రాజకీయ శక్తులను కూడా వెలికి తీయాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు. వైసీపీ ఇలాంటి చీప్ రాజకీయాలకు దిగడం వారి బలహీనతకు నిదర్శనం. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు అని ఆయన హెచ్చరించారు. భారతీయ న్యాయ సంహిత , ఐటీ చట్టాల ప్రకారం వెంటనే కేసు నమోదు చేసి, బాధ్యులను అరెస్ట్ చేసి, ఈ కుట్రను పూర్తిగా బహిర్గతం చేయాలని ఆయన ఎంపీ శివనాథ్ డిమాండ్ చేశారు. సాక్షి పత్రిక వెంటనే ఆ కథనాన్ని ఉపసంహరించుకుని, ప్రజల ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. సాక్షి కుట్రపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేసినట్లు ఎంపీ తెలియజేసారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే సన్నిహితుల కాల్స్ డేటా రికార్డులు చేయిస్తున్నానంటూ తన వ్యక్తిత్వంను దెబ్బతీసే విధంగా , తన పరువుకు నష్టం కలిగించడమే కాకుండా కూటమి పార్టీల మధ్య విభేదాలు సృష్టించేలా కథనాలు ప్రచురిస్తున్న 'సాక్షి' దినపత్రికపై కఠిన చర్యలు తీసుకోవాలని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని విజయవాడ పోలీస్ కమిషనర్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ)లను కోరడం జరిగింది. ఎమ్మెల్యే అనుచరుల కాల్స్ రికార్డులు చేయిస్తున్నానంటూ తనపై మార్చి 24వ తేదీన 'ఎమ్మెల్యేలపై బుసకొడుతున్న కాల్‌నాగు' అనే శీర్షికతో ప్రచురితమైన వార్త పూర్తిగా నిరాధారమైనదని, తప్పుడు ఆరోపణలతో ఉందంటూ ఎంపీ శివనాథ్ స్పష్టం చేశారు. సంబంధిత వార్త ప్రచురించిన సాక్షి యాజమాన్యంపైన, సంపాదకులు, వార్త రాసిన రిపోర్టర్లపై చర్యలు తీసుకోవాలంటూ విజయవాడ పోలీస్ కమిషనర్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ)లకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) లిఖిత పూర్వక ఫిర్యాదులను బుధవారం ఇచ్చారు. తాను అక్రమంగా ఎమ్మెల్యే ప్రధాన అనుచరుల కాల్ డేటా రికార్డులను సేకరిస్తున్నానని, వారి వ్యక్తిగత, రాజకీయ వ్యవహారాలపై నిఘా పెట్టానని సాక్షిలో వచ్చిన వార్త పచ్చి అబద్ధమని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. ప్రధానంగా విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న తన పరువు తీసేందుకు , కూటమిలో చిచ్చు పెట్టే ప్రయత్నంలో భాగంగానే సాక్షి పత్రిక పదే పదే తప్పుడు వార్తలు పరోక్షంగా తనను ఉద్దేశించి రాస్తోందని, ప్రస్తుతం తన పేరును పెట్టి తప్పుడు వార్త ప్రచురించిందని ఆయా ఫిర్యాదుల్లో ఎంపీ పేర్కొన్నారు. సాక్షి పత్రికలో వార్త రాసినట్లుగా తాను ఎమ్మెల్యే ప్రధాన అనుచరుల కాల్ డేటా రికార్డులను సేకరిస్తే అందుకు ముందుగా ఆయా సెల్ కంపెనీలను ఎమ్మెల్యేల అనుచరుల సెల్ నెంబర్లు ఇచ్చి, కాల్ డేటా రికార్డులను కోరాల్సి ఉందన్నారు. ఆ విధంగా తాను ప్రయత్నాలు చేసినట్లు గానీ, సెల్ కంపెనీలను కోరినట్లు గానీ ఏమైనా సాక్షి పత్రిక యాజమాన్యం వద్ద ఆధారాలు ఉన్నాయా? ఉంటే వెల్లడించాలని ఎంపీ శివనాథ్ డిమాండ్ చేశారు. అధికార కూటమి ఎంపీగా ఉన్న తనపై ఏదో రీతిన బురద జల్లేందుకు సాక్షి దిన పత్రిక యాజమాన్యం చూస్తోందని ఎంపీ చిన్ని తెలిపారు. అదే విధంగా తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల మధ్య విభేదాలు సృష్టించి, ప్రజల్లో అలజడి రేపేందుకే ఇటువంటి కల్పిత గాథలను సాక్షి యాజమాన్యం ఉద్దేశ్యపూరిత కుట్రతో అల్లుతున్నారని ఆయన మండిపడ్డారు. సాక్షి దిన పత్రిక యాజామాన్యం ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడి కాల్ డేటా రికార్డులను తాను సేకరిస్తున్నట్లుగా ప్రచురించిన కథనంలో మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు తాను నియోజకవర్గంలో వ్యవహారాలు నడుపుతున్నట్లు సాక్షి పేర్కొనడాన్ని ఎంపీ శివనాథ్ (చిన్ని) తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం రాజకీయ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు చూపించే దుష్ట ప్రయత్నమని విమర్శించారు . బదిలీలు, కాంట్రాక్టులు, ప్రభుత్వ పనితీరులో తాను అనవసరంగా జోక్యం చేసుకుంటున్నట్లు నిరాధార వార్తలను తరచూ ప్రచురించడం ద్వారా తన ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని ఎంపీ ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పుడు నిరాధారమైన ఆరోపణలతో తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా ఎమ్మెల్యే అనుచరుల కాల్ డేటా రికార్డులను తాను సేకరిస్తున్నానని, ఎమ్మెల్యేలంతా తనపై కోపంగా ఉన్నారంటూ తన పేరును పత్రికా కథనంలో ఉదహరించి సాక్షి దిన పత్రిక యాజమాన్యం తన పరువుకు నష్టం వాటిల్లేలా చేసిందన్నారు. ఈ తప్పుడు వార్తల వల్ల తాను తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని, ప్రజాప్రతినిధిగా తనకున్న గౌరవానికి భంగం కలిగిందని ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు . సమాజంలో అశాంతిని రేకెత్తించి, అల్లర్లకు పురిగొల్పేలా ఉన్న ఈ కథనంపై భారతీయ న్యాయ సంహిత , ఐటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు . 'సాక్షి' యాజమాన్యం, చీఫ్ ఎడిటర్ ఆర్. ధనంజయ రెడ్డి, సంబంధిత రిపోర్టర్లపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన విజయవాడ పోలీసు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు . ఎమ్మెల్యే అనుచరుల కాల్ డేటా రికార్డులను సేకరిస్తున్నానని సాక్షి పత్రికలో తనపై రాసిన వార్త విషయంలో ఆధారాలు ఉంటే వెంటనే బయటపెట్టాలని, లేని పక్షంలో తాను సాక్షి దినపత్రిక యాజమాన్యం , ఎడిటర్, వార్త రాసిన రిపోర్టర్లపై క్రిమినల్ చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటంకు సైతం వెనుకాడేది లేదని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల కాల్ రికార్డుల డేటా సేకరిస్తున్నానని తనపై రాసిన నిరాధరమైన, తప్పుడు వార్తను వెనక్కి తీసుకుంటూ సాక్షి దినపత్రికలోనే తనకు బహిరంగ క్షమాపణ సాక్షి యాజమాన్యం చెప్పాలని డిమాండ్ చేశారు.

## వడదెబ్బ పై అప్రమత్తత అవసరం



పులిచెర్ల, మార్చి 25,(నేటి శుభోదయ) :ఎండలో ఎక్కువసేపు ఉండటం వల్ల శరీర ఉష్ణోగ్రత ప్రమాదకరంగా పెరిగి శరీర నియంత్రణ వ్యవస్థ దెబ్బతినే పరిస్థితిని వడదెబ్బఅంటారని, దీనివల్ల ప్రాణం పోయే పరిస్థితి ఎర్పడుతుందని కావున అప్రమత్తంగా ఉండాలని పులిచెర్ల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. గడ్డంవారిపల్లె హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, మగత నిద్ర లేదా కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి, తలనొప్పి, తల తిరగడం, బలహీనత, అలసట, నోరు ఎండిపోవడం, వాంతులు లేదా వికారం, అయోమయం, మాట్లాడడంలో ఇబ్బంది దీని లక్షణాలని తెలిపారు.ప్రథమ చికిత్స లో భాగంగా వెంటనే బాధితుడిని చల్లని ప్రదేశానికి తరలించి గాలి వచ్చేలా చూడాలని, బిగుతైన బట్టలు సడలించి పడుకోబెట్టి శరీరంపై చల్లని తడి గుడ్డతో తుడవాలన్నారు. స్పృహ ఉన్నట్లయితే ఓ.ఆర్.యస్. ద్రావణం లేదా చల్లని నీరు తాగించాలన్నారు. పరిస్థితి తీవ్రమైతే 108 సహాయంతో వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా నివారించేందుకు ఎండ సమయంలో బయటకు వెళ్లడం తగ్గించాలని, పనులను ఉదయం లేదా సాయంత్రం చక్కపెట్టుకోవాలని, తగినంత నీరు, చల్లని పానీయాలు, ఓ.ఆర్.యస్ ద్రావణం తీసుకోవాలని తెలిపారు.పలుచని, లేత రంగు బట్టలు ధరించాలని, తలపై రుమాలు, టోపీ లేదా గుడ్డ కప్పుకోవాలని,పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. వేసవిలో మితంగా భోజనం చేయాలని, కూల్ డ్రింక్స్, మద్యం సేవించరాదని, ఈ సూచనలు పాటించడం ద్వారా వడదెబ్బను నివారించవచ్చునని మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడుకోవచ్చునని తెలిపారు. సమావేశంలో పర్యవేక్షకులు పురుషోత్తం, మహిళా ఆరోగ్య కార్యకర్త జరీనా, ఆషాలు కృష్ణవేణి, మాధవి, జయమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన హనుమంతరావు



పులిచెర్ల, మార్చి 25,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు తనిఖీ చేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్. ఫార్మసీ స్టోర్, ఓపి సేవలు, లేబర్ రూమ్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంజీవని ద్వారా అందించునున్న వైద్య సేవలు ఏర్పాట్లపై పరిశీలించారు. అధికారి వెంట వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఆయురారోగ్య వైద్యులు సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది ఉన్నారు.

## కోరుకొండ ఇనాం భూములకు నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించిన ఎమ్మెల్యే


**బత్తుల బలరామకృష్ణకు రైతులు, ప్రజల సత్కారాలు, అభినందనలు..!**

**ఆనందభాష్పాలు..!!**

**- ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే బాధిత రైతాంగం కోసం అహర్నిశలు శ్రమించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ.**

**- తమ భూములను నిషేధిత జాబితా నుంచి మోక్షం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేసిన బాధిత రైతాంగం.**

**- కోరుకొండ జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని కలిసి ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపిన కోరుకొండ గ్రామస్తులు, అన్నదాతలు.**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న కోరుకొండ ఈనాం భూముల సమస్యకు తన పట్టు వదలని కృషితో పరిష్కారాన్ని సాధించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకి బాధిత రైతాంగం కృతజ్ఞతలు తెలిపింది. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే కోరుకొండ ఇనాం భూములను నిషేధిత జాబితా అంటే 22 ( ఏ) నుంచి విముక్తి చేయించడానికి ఎమ్మెల్యే బలరామకృష్ణ అహర్నిశలు శ్రమించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని గత 20 నెలల కాలంలో పలుమార్లు కలిసి వినతి పత్రాలు అందించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి కోరుకొండ ఈనామ్ భూముల సమస్యను తీసుకువెళ్లి.. పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రెవెన్యూ మంత్రి సత్య కుమార్ని అనేకసార్లు కలిసి కోరుకొండ ఈనాం భూముల బాధిత రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రాలు అందించి ప్రత్యేకంగా భేటీ అయి.. వారిపై కూడా ఒత్తిడి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేసిన ప్రయత్నాలు ఫలించి.. ఎట్టకేలకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం కోరుకొండ ఈ నామ్ భూములను 22 (ఏ) నుంచి విడుదల చేస్తూ



అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయడంతో.. కోరుకొండ రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. బుధవారం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని ఎంతో ఆత్మీయంగా కలిసిన కోరుకొండ ఈనామ్ భూముల బాధిత రైతులు .. తమ కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని పూలమాలలతో సత్కరించి.. తమ కృతజ్ఞతలు తెలియజేసి సంతోషాన్ని పంచుకున్నారు. కోరుకొండ గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతు నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# భక్తుల సౌకర్యాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆలయ ఈఓ వి. కె. శీనానాయక్




విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ దేవాలయాల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలు గురించి భక్తులకు ×ు=ా కాల్స్ ద్వారా =+ూ శాఖ సేకరిస్తున్న వివరాలు ప్రకారం త్రాగునీటి సదుపాయాలు, పారిశుద్యం విషయాలలో మరింత మెరుగ్గా వ్యవహారించాలని ఇటీవల దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశించిన ప్రకారం బుధవారం ఉదయం ఆలయ ఈవో శీనానాయక్ దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులతో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు.ఘాట్ రోడ్ ఓం నుండి ప్రధాన ఆలయం లోపల వరకు మంచి నీటి సరాఫరా వ్యవస్థ, పారిశుధ్య స్థితిగతులు గమనించి, తగు ఆదేశాలు జారీ చేశారు.వేసవి ఎండలు నుండి భక్తులను సంరక్షణ చేసేందుకు గానూ కూల్ పెయింట్, కాయిర్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.చలువ పందిళ్ళు ఏర్పాటు, చలివేంద్రం, మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేయాలని ఈవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్. రమాదేవి, ఏ ఈవో ఎన్. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌తో ప్రజా సమస్యలకు త్వరిత పరిష్కారం

**-గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం, మార్చి 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తున్నాయని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మంగళవారం గన్నవరం టీడీపీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ఆయన నియోజకవర్గానికి చెందిన ప్రజలను నేరుగా నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా భూవివాదాలు, పింఛన్లు, రేషన్, గృహ నిర్మాణం, రహదారులు, తాగునీరు తదితర అంశాలకు సంబంధించిన పలు అర్జీలు ప్రజలు స్వీకరించారు. ప్రతి అర్జీని పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, సమస్యలను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపడమే ప్రజా దర్బార్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, ప్రతి సమస్యకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ భేటీ

**-ఏపీలో సినిమా షూటింగ్‌లు, ఫిలిం ప్రొడక్షన్ అంశాలపై చర్చ**



అమరావతి, మార్చి 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి ఇద్దరి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రంలో సినిమా రంగానికి సంబంధించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు సంజయ్ దత్ ముఖ్యమంత్రికి వివరించారు. సినిమా షూటింగ్‌లకు ఏపీని కేంద్రంగా చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలు, ఉన్న అవకాశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఫిలిం స్టూడియోలు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా ప్రణాళికలు ఉన్నామని సంజయ్ దత్‌కు ముఖ్యమంత్రి వివరించారు. తద్వారా సినిమా, వినోద రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముఖ్యమంత్రి సంజయ్ దత్‌ను కోరారు.

## సాగును పండుగలా మార్చడం సీఎం చంద్రబాబు లక్ష్యం

**-గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**-85 మందికి రూ. 55,71,034 విలువైన చెక్కులను పంపిణీ**



గన్నవరం,మార్చి25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) వ్యవసాయాన్ని పండుగ చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. రైతన్న మీ కోసం వారోత్సవాల్లో భాగంగా ఆయన మంగళవారం మర్లపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా రైతులను కలిసి, సాగులో వారు ఎదుర్కొంటున్న సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రైతన్నల పక్షపాత ప్రభుత్వమని, అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి ప్రాజెక్టులు, కాలువల పూడికతీత పనులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో రైతుల నుంచి వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గన్నవరంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ 85 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్ ) కింద మంజూరైన రూ. 55,71,034 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరప్రదాయిని అని అన్నారు. వైద్యం కోసం అప్పుల పాలవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ నిధులను వేగంగా విడుదల చేస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే తమ బాధ్యత అని కేవలం రాజకీయాల కోసమే కాకుండా, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతోనే నిరంతరం అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని యార్లగడ్డ స్పష్టం చేశారు .

# బీసీ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



అమరావతి, మార్చి 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) బీసీ హాస్టళ్లపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మరో రెండు నెలల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుందని, ఈలోగా హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణాలు, ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. మరో రెండు నెలల తరవాత నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు చేరే నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. హాస్టళ్లలోకి దోమలు రాకుండా దోమల నెట్ లు కిటికీలు, ద్వారాల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. పరిశుద్ధమైన తాగునీరు అందించడంలో భాగంగా గడువులోగా ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. బీసీ హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కొత్తగా ఏర్పాటు చేయబోయే 10 ఎంజేపీ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరానికి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలనన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో బీసీ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ఏ ఒక్క బీసీ బిడ్డ బడి బయట ఉండకూడదన్నారు. ఆదరణ 3.0 పథకం అమలుపై తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, బీసీ కార్పొరేషన్ జీఎం భీమశంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వైవిధ్య పంటల సాగుతో సుస్థిర వ్యవసాయానికి బాటలు వేయండి

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు, గద్దె అనూరాధ**



విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- రైతులు వైవిధ్య పంటల సాగుతో సుస్థిర వ్యవసాయానికి బాటలు వేసి అధిక దిగుబడి, నికరాదాయం పొందాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సూచించారు. ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ వారికి పెట్టుబడి ఖర్చుల కోసం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాన్ని అమలుచేస్తోందన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనూరాధ తో కలిసి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు రైతన్నా మీకోసం కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులతో కొద్దిసేపు ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి శ్రేణులతో కలిసి 'రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం' పేరుతో రైతులకు కరపత్రాలు పంపిణీ చేశారు. నీటి భద్రత, పంటల ప్రణాళిక, ఆధునిక సాంకేతి కత, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రిజర్వాయర్లలో నీరు ఉన్న నేపథ్యంలో మే 15 నుంచి ముందస్తు సాగు మొదలు పెట్టాలి. దీనివల్ల అకాల వర్షాల నుంచి పంటలను కాపాడుకోవచ్చు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉంది. అందువల్ల నీటిని పొదుపుగా వినియోగించాలన్నారు. కృత్రిమ మేధ(ఏఐ), ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. సహజ పద్ధతుల్లో సేంద్రీయ ఎరువులతో పంటల సాగుతోనే రైతులు తమ పొలాలలో ఆరోగ్యవంతమైన పంటల దిగుబడులు సాధించవచ్చున్నారు.రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు రాయితీ కింద కిసాన్ డ్రోన్ల యంత్రాలు, రైతులు పండించే ధాన్యం సేకరించడం, బిందు, తుంపర సేద్యాన్ని విస్తరింప చేయడం, సన్న, చిన్న కారు రైతులకు రాయితీలను అందించడంతో పాటు పంట నాణ్యత గణనీయంగా పెంచుతున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల పరిజ్ఞానాన్ని రైతులకు అందిస్తూ క్షేత్రస్థాయిలో రైతు సమస్యలు పరిష్కరించడానికి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సాగునీటి సౌకర్యాలు కల్పిస్తూ రైతులను అన్ని విధాల ఆదుకుని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన రైతులకు సూచించారు. తుమ్మలపాలెం ఎత్తిపోతల పథకం విద్యుత్తు బిల్లుల బకాయి సమస్యను ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారి దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఖాజీమాన్యం, రెవెన్యూ సంబంధిత దీర్ఘకాలిక సమస్యలను కూడా ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాదు గారి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అమరావతి రాజధాని మన మైలవరం ప్రాంతానికి కూడా వరమన్నారు. జల్ జీవన్ పథకంకు కేంద్రం 11,500 కోట్ల నిధులు కేటాయించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మారనున్న గుడివాడ రూపురేఖలు..52 వార్డులుగా విభజన

**విభజనపై జీవోఎంఎస్ నెంబర్ 64 విడుదల చేసిన పురపాలక,పట్ట ణాభివృద్ధి శాఖలు**

గుడివాడ, మార్చి 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్ర పురపాలక పరిపాలనా విభాగం, పట్ట ణాభివృద్ధి శాఖ విడుదల చేసిన జీవోఎంఎస్ నెంబర్ 64 ప్రకారం గుడివాడ పురపాలక సంఘం రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. పట్టణాలలో పెరుగుతున్న జనాభా ప్రకారం వార్డులు, డివిజన్ల పరంగా మార్పుల్ని ప్రభుత్వం సూచించడంతో గుడివాడ పట్టణంలో త్వరలో మార్పులు అనివార్యం కానున్నాయి. గుడివాడ 1937లో నగర పంచాయతీ అయింది. నేడు స్పెషల్ గ్రేడు మున్సిపాల్టీగా 36 వార్డులతో 12. 67 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కొనసాగు తోంది. గుడివాడ పురపాలక సంఘంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 1,18,167 మంది జనా భాగా ఉండగా ప్రస్తుతం 1,74,000 ఉండవచ్చన్న అంచనాలున్నాయి. అయితే, పురపాలక అధికారులు మాత్రం అంత జనాభా లేరని చెబుతున్నారు. త్వరలో చేపట్టనున్న జన గణన లెక్కల్లో వాస్తవికత వెలుగులోకి వస్తుంది. గతంలో పట్టణంలో 28 వార్డులు ఉండగా దాన్ని 2000 సంవత్సరంలో 36 వార్డులుగా చేశారు. నాటి నుంచి అదే సంఖ్య కొనసాగుతోంది.

### వైకాపా వల్లే ఆగిన గ్రామాల విలీనం.

గుడివాడ పట్టణానికి ఆనుకుని ఉన్న వలివర్తిపాడు, లింగవరం, మల్లాయపాలెం, బొమ్ములూరు, బిళ్లపాడు, భూషణగుళ్ల గ్రామాలను


**నగరపాలక సంస్థల్లో వార్డుల పునర్విభజన**

| జనాభా | డివిజన్ల సంఖ్య |
|---|---|
| 2 లక్షలలోపు | 60 |
| 2 లక్షలపైన 3 లక్షలలోపు | 62 |
| 3 లక్షలపైన 4 లక్షలలోపు | 66 |
| 4 లక్షలపైన 5 లక్షలలోపు | 68 |
| 5 లక్షలపైన 6 లక్షలలోపు | 72 |
| 6 లక్షలపైన 10 లక్షలలోపు | 76 |
| 10 లక్షలపైన 15 లక్షలలోపు | 86 |
| 15 లక్షలపైన | 120 |

**పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో జనాభా ఆధారంగా వార్డుల పునర్విభజన**

| జనాభా | వార్డుల సంఖ్య |
|---|---|
| 30 వేల జనాభాలోపు | 23 |
| 30 వేలపైన 40 వేల లోపు | 28 |
| 40 వేలపైన 50 వేల లోపు | 32 |
| 50 వేలపైన 60 వేల లోపు | 36 |
| 60 వేలపైన 80 వేల లోపు | 40 |
| 80 వేలపైన లక్షలోపు | 44 |
| లక్షపైన 1.50 లక్షలలోపు | 48 |
| 1.50 లక్షలపైన | 52 |

పురపాలక సంఘంలో విలీనం చేయాలని వచ్చిన ఆదేశాలతో అప్పటి వైకాపా నేతలు పట్టణాన్ని వారికి నచ్చిన విధంగా మార్చేశారు. గ్రామాల విలీన ప్రక్రియను వైకాపా పార్టీకి బలం చేకూరేలా అడ్డదిడ్డంగా చేశారని గుడివాడ పట్టణ తెదేపా అధ్యక్షుడు దింట్యాల రాంబాబు కోర్టును కూడా ఆశ్రయించారు. దీంతో గ్రామాల విలీనం ఆగిపోయింది. పురపాలక ఎన్నికలు, ఆ విలీన గ్రామాల పరిధిలోని ఆరు గ్రామాల పంచాయతీ ఎన్నికలు నిలిచిపోయి అభివృద్ధి కనుమరుగైంది. ఆ ఆరు గ్రామాల్లో, పట్టణంలో ఎన్నికలు జరగక స్థానిక సంస్థల పాలకవర్గాలు లేక ప్రభుత్వం నుంచి రావాల్సిన పలు రకాల నిధులు, ఆర్థిక సంఘం నిధులు విడుదల కాలేదు. ప్ర ుస్తుత రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం లక్షన్నరకు పైగా జనాభా గల పురపాలక సంఘాలను 52 వార్డులుగా విభజించాల్సి ఉంది. భవిష్యత్తులో గుడి వాడ పురపాలక సంఘం 52 వార్డులు కానుంది. ఈ క్రమంలో మళ్లీ ఆ ఆరు గ్రామాలను కూడా విలీనం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.



గుడివాడ పట్టణం

# సర్పంచ్ లకు చెక్ పెట్టేశారు

**- చెల్లింపులు నిలుపుదల**

**- అత్యవసరమైతే డిడిఓ అనుమతి**

**- సిద్దమవుతున్న ప్రత్యేక అధికారుల జాబితా**




అమరావతి, నేటి శుభోదయ ::: మరో వారం రోజుల్లో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న సర్పంచులకు ప్రభుత్వం చెక్ పెట్టింది. ఏప్రిల్ 2 తో వీరి పదవి కాలం ముగుస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ లోపుగా కొందరు సర్పంచులు నిధులు దుర్వినియోగం చేస్తారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. బుధవారం నుంచి సర్పంచులు నేరుగా చెల్లింపులు చేయడానికి అవకాశం లేదు. జీతాలు వంటి అత్యవసర చెల్లింపులు చేయాల్సి వస్తే డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్(డిడిఓ) ఆమోదించాలి.సర్పంచ్ సిఎఫ్ఎమ్ఎస్ ద్వారా బిల్లులకు థంబ్ వేస్తే మంగళవారం వరకూ నేరుగా ట్రజరికీ వెళ్లేది.కాని ఇప్పుడు డిడివొ లాగిన్ కు వెళుతుంది. ఆయన ఆ ఖర్చులు పరిశీలించి థంబ్ వేస్తేనే ట్రజరీకి వెళుతుంది. అంతేగాక బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ వీడియో కాన్ఫరెన్స్ లో అందరూ జిల్లా పంచాయతీ అధికారులకు(డిపివొ) చెల్లింపులపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడైనా కార్యదర్శులు సర్పంచ్ లతో కుమ్మక్కై నిధులు తీసుకునే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో కూడా సర్పంచ్ లకు రెండు మూడు నెలల పదవీకాలం ఉండగానే వారి చెక్ పవర్ రద్దు చేసి చెక్ బుక్ లను అధికారులు స్వాధీనం చేసుకునేవారు. ఇప్పుడు చెక్ లతో పని లేకుండా నేరుగా సిఎఫ్ఎమ్ఎస్ ద్వారా విధులు ఖర్చు చేసుకునే విధానం ఈ ఆంక్షలు విధించారు.

**- సిద్ధమవుతున్న ప్రత్యేక అధికారుల జాబితా**

వచ్చే నెల మూడు నుంచి సర్పంచుల స్థానంలో ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకునేందుకు జాబితాలను సిద్ధం చేస్తున్నారు. బుధవారం సాయంత్రానికి మండలాల వారీగా ప్రత్యేక అధికారులను ఎవరు నియమించాలనే దానిపై జాబితాను సిద్ధం చేసి ఆయా జిల్లాల కలక్టర్లకు అందజేయాల్సి ఉంది.అందుకు ముమ్మర కసరత్తులు చేపడుతున్నారు. అసలు ఈ ప్రత్యేకత అధికారులుగా ఎవర్ని నియమిస్తారంటే, మండల స్థాయిలో తాసిల్దార్, ఎంపీడీవో, ఇద్దరు డిప్యూటీ ఎంపీడీవోలు, ఇద్దరు ఎంఈఓలు, మండల వ్యవసాయ,ఉద్యానవన, వెటర్నరీ, మండల పరిషత్ పరిపాలనాధికారి వంటి వారిని నియమిస్తారు. మండల స్థాయిలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఉన్నప్పటికీ వారిని ప్రత్యేక అధికారులుగా నియమించడానికి నిబంధనలు వర్తించవు. ఎందుకంటే వారే పనులకు సంబంధించి ఎం బుక్ చెక్ మెజర్మెంట్ చేస్తారు.అందువల్ల వాళ్లకే నిధులు ఖర్చు పెట్టే అవకాశం ఉండదు. కొన్ని మండలాల్లో ఎక్కువ గ్రామపంచాయతీ ఉండటం వల్ల రెండు,మూడు పంచాయతీలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించే అవకాశాలు ఉన్నాయి.అయితే తాసిల్దార్, మండల విద్యాశాఖ వంటి అధికారులు బిల్లులు చెల్లింపులో మరింత లోతుగా ఆలోచించి నిర్ణయం తీసుకోవటంతో పాటు గ్రామ పంచాయతీ వ్యవస్థపై తగినంత అవగాహన లేకపోవడం వల్ల వారిని ప్రత్యేక అధికారులుగా నియమించుకోవడానికి చాలా మంది ఉత్సవం చూపడం లేదని సమాచారం.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1,069 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లాల విభజన అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 342 గ్రామ పంచాయతీలు, కాకినాడలో 385,తూర్పుగోదావరి జిల్లా 342 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

## మానికొండలో రైతన్న మీ కోసం కార్యక్రమం
## రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

**-ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్**



ఉంగుటూరు, మార్చి 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఉంగుటూరు మండలం మానికొండ గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీ కోసం" వారోత్సవాల కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణ జిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో రైతుల వద్దకు వెళ్లి కరపత్రాలు అందజేసి, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. గన్నవరం నియోజకవర్గం నుంచే పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులను రాష్ట్రవ్యాప్తంగా సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గురుమూర్తి తెలిపారు. రైతులకు ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపన తర్వాత ఎప్పుడూ లేని విధంగా మానికొండ గ్రామం భారీ మెజారిటీ ఇచ్చిందని, అందుకే ఈ గ్రామాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. మానికొండతరిగొప్పల రోడ్డుతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి మొత్తం రూ.3.45 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. ఇందులో రూ.2.50 కోట్లతో అధ్వానంగా ఉన్న రహదారిని 10 రోజుల్లో ప్రారంభిస్తామనీ, మరో రూ.95 లక్షలతో నందమూరు రోడ్డును నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో 60 వేల మందికి ఇంటి వద్దే రక్త పరీక్షలు నిర్వహించామని, రైతులకు ఇచ్చే పట్టాదారు పాస్ పుస్తకాలలో లోపాలను సరిచేసి, రాష్ట్ర రాజముద్రతోనే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, ఉంగుటూరు మండల అధ్యక్షులు కొలుసు రవీంద్ర, రాష్ట్ర టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్నా, మానికొండ గ్రామ టిడిపి అధ్యక్షులు యడ్లపల్లి సాయిబాబు, మానికొండ పిఏసిఎస్ చైర్మన్ అరికట్ల రవి, కుందేటి చంద్రశేఖర్, గొడ్డళ్ల చిన్న రామారావు, బెజవాడ నాగేశ్వరరావు, చింత వాసుబాబు, కొండేటి వెంకటేశ్వరరావు, అరుమళ్ళ కృష్ణారెడ్డి, మేడేపల్లి రమ, తుమ్మల లత, దాసరి రవళి, కొసరాజు సాయి, షేక్ ఫిరోజ్, షేక్ అజీజ్, విష్ణు, పొట్లూరి భువనేశ్వరి, రాజబోయిన శివాజీ, యర్రగుంట్ల వినోద్, కొమ్మారెడ్డి రాజేష్, బోడపాటి రవి, తిరువీధి నరేష్, వేలమర్తి రాజు, లంకా సత్తిరాజు, గుడ్డేటి అనిల్, ఉయ్యూరు మురళి, తోటా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## చింతామోహన్,కేంద్ర మాజీ మంత్రి
## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రెస్ కాన్ఫరెన్స్




హైదరాబాద్, మార్చి26(నేటి శుభోదయ):యుద్ధం విషయం గుర్తొస్తే చనిపోయిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ గుర్తొస్తారు.ఫిబ్రవరి,1991 ఇరాన్,కువైట్ మధ్య అమెరికా ప్రోత్సాహంతో యుద్ధం జరిగిందన్నారు. అప్పుడు రాజీవ్ గాంధీ ప్రతిపక్షనేతగా ఉన్నారు.ఆయన ఢిల్లీ నుంచి మాస్కోకు వెళ్లి,గార్బచేవ్ తో యుద్ధ విరమణ విషయమై మాట్లాడారు.అక్కడి నుంచి టెహ్రాన్ కు వెళ్లి,ప్రపంచ అందరి నేతలతోమాట్లాడి,తర్వాత ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ తో కూడా మాట్లాడి,ఫిబ్రవరి 28,1991న,యుద్ధ విరమణ చేయించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ.ఆ తర్వాత దుబాయ్ మీదుగా,ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చినప్పుడు.మేమందరం సాదరంగా గౌరవించడం జరిగింది.కాంగ్రెస్ అధికారంలో లేకపోవడం,రాజీవ్ గాంధీ వంటి సమర్థులు లేకపోవడం వల్లే యుద్ధం వచ్చింది.ప్రధాని మోడీ లాగా,రాజీవ్ గాంధీ ఢిల్లీలో కూర్చోలేదు.ధైర్యంగా ముందడుగు వేశారు.యుద్ధాన్ని ఆపారు.మోడీ బలహీనమైన విదేశాంగ విధానాన్ని ప్రపంచం అంతా నవ్వు కుంటున్నారు.అమెరికాకు తొత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ మారలేదు.యుద్ధం ఆపగలిగే మొగోడు,మొనగాడు రాజీవ్ గాంధీ వంటి వారు ప్రపంచంలో ఎవరూ లేరు.ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన విషయాన్ని నేను సమర్థిస్తున్నాను.యంపీ,ఎమ్మెల్యే సీట్లు పెంచడంలో ఎలాంటి లాజిక్ లేదు.డైవర్షన్ పాలిటిక్స్ కోసం ఇప్పుడు ఆ అంశాన్ని తెరపైకి తెచ్చారు.గ్యాస్ దొరకడం లేదు.రేట్లు పెరిగాయి.పెట్రోల్ బంకులు దగ్గర హైదరాబాద్ లో ఆటోలు భారీ క్యూలు కనిపిస్తోంది.ఒక్క ఉత్తరప్రదేశ్ లోనే 160 యంపీ స్థానాలు,దక్షిణ భారతదేశం అంతా కలిపి 200 సీట్లు లేకపోవడం చాలా దారుణం.బీహార్,ఉత్తరప్రదేశ్ రెండు రాష్ట్రాలు ఒక్కరి చేతిలోకి పోతే,దేశం ఏమైపోతదో? భవిష్యత్తులో దేశంలో రెండు ముక్కలైనా నాకైతే ఆశ్చర్యం లేదు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,కర్ణాటక,కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలే కేంద్రానికి 70శాతం పన్నులు కట్టుతోంది.అనాలోచిత ప్రతిపాదిత నియోజకవర్గ సీట్లు పెంపు ఆలోచన వెనక్కి తీసుకోవాలి.ఇదే సమయంలో మహిళల రిజర్వేషన్లు పెరుగుదలను స్వాగతిస్తున్నాను.నిన్న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కరెక్టు కాదు.ఆ జడ్జిమెంట్ ను ఖండిస్తున్నాను.వ్యతిరేకిస్తున్నాను.బైబిల్ పట్టుకున్న మాల-మాదిగలు,కమ్మ,రెడ్లు అవుతారా?.అంటరానితనం అంటే ఏమిటో ఢిల్లీ పెద్దలకు తెలీదు.2029 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే,రాజ్యాంగ సవరణ చేసి,దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తామని మాటిస్తున్నాను.ఎప్స్టిన్ ఒక సెక్స్ బ్రోకర్.ప్రపంచంలో ఉన్న దేశాధినేతలకు రష్యా అమ్మాయిలను సప్లై చేస్తాడు.70,80 ఏళ్లు వృద్ధులైన దేశాధినేతలు,పెట్టుబడిదారులకు,30 ఏళ్ల రష్యా యువతులను సెక్స్ రాకెట్ లోకి దించుతాడు.సెక్స్ రాకెట్ ముఠా రహస్యాలు ఇరాన్ దేశంలో టెహ్రాన్ అనే ప్రాంతంలో ఉన్నదనే అనుమానంతో,బాంబుల దాడి ప్రారంభించారు.

## గ్రామ సర్పంచులకు ఘన సత్కారం



నందివాడ, మార్చి 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ)మండలంలోని గ్రామ సర్పంచులకు నందివాడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. పదవీకాలం ముగిసిన సందర్భంగా గ్రామాభివృద్ధికి చేసిన సేవలను గుర్తిస్తూ సర్పంచులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచులు చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. ప్రజలకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జడ్పీటీసీ సభ్యురాలు కందుల దుర్గా కుమారి, ఎంపీడీవో పి.మల్లేశ్వరి, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సరఫరా పర్యవేక్షణతో పాటు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

### మునిసిపల్ కమీషనర్ మనోహర్



గుడివాడ మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలోని హరిజన కాలనీ మరియు వాలివర్తిపాడు రోడ్డులో బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీటి సరఫరా వ్యవస్థను పరిశీలిస్తూ, రెసిడ్యువల్ క్లోరినేషన్‌ను పరీక్షించారు. హరిజన కాలనీ, వాలివర్తిపాడు రోడ్డులో నీటి పైప్‌లైన్‌లలో లీకేజీలు ఉన్నాయా అనే విషయాన్ని తక్షణమే గుర్తించాలని అధికారులను ఆదేశించారు.లీకేజీలు పూర్తిగా గుర్తించే వరకు పైప్‌లైన్‌లను ఒక్కొక్కటిగా నిలిపివేసి, కాలుష్యం కలిగిన పైప్‌లైన్‌ను గుర్తించాలని సూచించారు. అలాగే, ఆ సమయంలో నీటి సరఫరా నిలిపివేయబడిన గృహాలకు తాగునీరు అందించేందుకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా కాలనీలలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. చెత్త సేకరణ, వీధుల శుభ్రత, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు సక్రమంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## విదేశీ పక్షుల సంరక్షణకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



సత్యసాయి జిల్లా, నేటి శుభోదయ ::: సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం వీరాపురం లోని పక్షుల సంరక్షణ సుమారు 15 వేల కిలోమీటర్ల దూరం నుండి వచ్చే సైబీరియన్ పక్షులకు అవసరమైన ఆహారం, నీరు సమకూరుస్తాం సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. చెట్ల పైనుంచి కింద పడే పక్షి పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక సంరక్షకుడిని నియమించాం.పక్షి పిల్లలకు మెరుగైన చికిత్స, ఆహారం అందించేందుకు నిపుణులైన యానిమల్ ప్రొటెక్షన్ ఎన్జీవోలతో సమన్వయం చేసుకుంటున్నాం.వీరాపురం, వెంకటాపురం, చిలమత్తూరు సప్లై ఛానల్స్ పూడిక వల్ల నీటి ఎద్దడి కలగకుండా, వెంటనే పూడికతీత పనులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరిస్తాం.పుట్టపర్తి, లేపాక్షి సందర్శించే పర్యాటకులు వీరాపురానికి కూడా వచ్చేలా ప్రత్యేక బస్సు సౌకర్యాలు, ఇతర



మార్గాలనుపరిశీలిస్తున్నాం. సందర్శకులు పక్షులను వీక్షించేందుకు వీలుగా ఇప్పటికే వాచ్ టవర్ (క్లాక్ టవర్) ఏర్పాటు చేశాం.గ్రామస్తుల సహకారంతో ఈ పక్షుల విడిది కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి చక్రపాని, జెడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకట సుబయ్య,డీపీఓ సమత, ఏడీ మత్స్యకార చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## 'రైతుల వ్యవసాయ పనులకు అనువుగా చెరువుల పూడిక తీత కు అనుమతి ఇవ్వాలి

### - కోరుకొండ మండలం బీజేపీ అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ కె.); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం ప్రజలు పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, వారి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం సహకరించాలని కొరుకొండ మండల బీజేపీ అధ్యక్షులు అడవా సుధీర్ కుమార్ విజ్ఞప్తి చేసారు. ఈ ఏ మేరకు బుధవారం సాయంత్రం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అనడంలో అతిశయోక్తి లేదని తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురంధరేశ్వరి, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పంటలు పండించుకునేందుకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నీటిని అందించారని కొనియాడారు. అయితే చెరువుల్లో నీరు సరిగ్గా నిల్వ ఉండకపోవడంతో పంట సాగుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని పేర్కొన్నారు. కోరుకొండ మండలంలో అనేక గ్రామాలకు చెందిన చెరువులు మట్టితో నిండిపోవడం వల్ల ఆశించిన స్థాయిలో నీరు నిల్వ ఉంచలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు తక్షణం పరిష్కారం చూపాలని, చెరువులోని మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకునేందుకు నిబంధనల మేరకు అనుమతి ఇవ్వాలని అధికారులను బీజేపీ కోరిందని సుధీర్ కుమార్ తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే రబీ మరియు ఖరీఫ్ పంటల సాగుకు రైతులు మరింత తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటారని సుధీర్ హెచ్చరించారు..

# నీటి సంఘాల పనితీరు భేష్

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-దొసపాడు ఛానల్ లో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.**

**-జొన్నపాడు నుండి - రామాపురం వరకు ద్విచక్ర వాహనంపై... పర్యటించిన ఎమ్మెల్యే**

**-గత ప్రభుత్వానికి భిన్నంగా.... కూటమి పాలనలో నీటి చానల్స్ అభివృద్ధి..**

**-ఆక్వా,త్రాగునీటి చెరువులకు సరిపడా నీరు అందేలా చర్యలు తీసుకున్నాం.**

**అధికారులు,నీటి సంఘాల కమిటీలను అభినందించిన ఎమ్మెల్యే.**

**-మంచి ప్రభుత్వం ఉంటే అందరికీ ఎంత మంచి జరుగుతుందో మరోసారి నిరూపించాం**



నందివాడ, మార్చి 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) నీటి చానల్స్ అభివృద్ధి, రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో నీటి సంఘాలు చేస్తున్న కృషి అభినందనీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నందివాడ మండలంలో ఆక్వా రైతులు, ప్రజల త్రాగునీటి సమస్యలను పరిష్కరించడంలో తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.నందివాడ మండలంలో కీలకమైన దోసపాడు ఛానల్ లో జరిగిన అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే రాము పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల కమిటీలు, ఆక్వా రైతులతో కలిసి జొన్నపాడు నుండి రామాపురం వరకు సుమారు 16 కిలోమీటర్ల మేర దోసపాడు ఛానల్ లో జరిగిన పూడికతీత, తూడు,గుర్రపు డెక్క తొలగింపు, గట్ల అభివృద్ధి పనులను ద్విచక్ర వాహనంపై తిరుగుతూ ఎమ్మెల్యే రాము పరిశీలించారు. నందివాడ గ్రామం వంతెన వద్ద 100 మీటర్ల మేర తూడు నిలిచిపోవడాన్ని గుర్తించి ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. నీటి ప్రవాహం సక్రమంగా ఉండడంతో ఎగువ నుంచి తూడు వచ్చినట్లు తెలిపిన అధికారులు ప్రవాహంలో తరలిపోతుందని చెప్పారు. ఈ సందర్భంగా గతంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుత పరిస్థితులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఫోటోల రూపంలో అధికారులు ఎమ్మెల్యేకు చూపించారు దారి పొడవున కీలక ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాము అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా, రైతాంగానికి ప్రయోజనం చేకూర్చేలా, త్రాగునీటి చెరువులకు మీరు అందేలా అభివృద్ధి పనులు చేసిన అధికారులు, నీటి సంఘాలను ఎమ్మెల్యే రాము అభినందించారు.మంచి ప్రభుత్వం ఉంటే అందరికీ ఎంత మంచి జరుగుతుందో కూటమి ప్రభుత్వం నిరూపించిందని ఈ సందర్భంగా



ఎమ్మెల్యే రాము అన్నారు. గతంలో నీటి చానల్స్ ముఖాన కన్నెత్తి చూసిన పాపాన పోలేదని. సీజన్లతో సంబంధం లేకుండా, కాలువలు, డ్రైనేజీల్లో సమస్యలు తిష్ట వేసుకొని ఉండేవన్నారు. ఇక వరదలు వస్తే పరిస్థితి సరే సరి అనే నిష్టూరం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో సీజన్ కంటే ముందుగానే పలు ప్రధాన చానల్స్, డ్రెన్లలో జంగిల్ క్లినిక్ తో సహా అభివృద్ధి పనులు, పూర్తి కావడం సంతోష కరమని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, ఇరిగేషన్ డి.ఈ భరత్, ఏ ఈ అనిల్ , బీసీ చైర్మన్లు యార్లగడ్డ రవిబాబు, బొమ్మన బోయిన ఏసుబాబు, సురేష్,నీటి సంఘం అధ్యక్షులు మరియు టిడిపి నాయకులు దారం శ్రీను, సీతయ్య, అంజిరెడ్డి, ఉప్పల వెంకటేశ్వరరావు, కొండపల్లి రాఘవరెడ్డి, బాపిరెడ్డి, వెంకటేశ్వరరావు, కుర్మ శ్రీను, సూరపనేని సురేష్, నంబూరి రాకేష్, విర్ల లోకేష్, పలువురు అధికారులు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య గుడివాడ నిర్మాణంలో భాగస్వామ్యం అవుదాం

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే**

**-రికార్డులు పరిశీలించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు...మౌలిక వసతులపై సమీక్షించిన ఎమ్మెల్యే**

**-గుడివాడ ఆసుపత్రికి సిటీ స్కాన్ మంజూరు... త్వరలో మరిన్ని మెరుగైన వసతులు:ఎమ్మెల్యే రాము**

**-ఆసుపత్రికి వచ్చే ప్రజలు,రోగుల....సంతృప్తికి ప్రాధాన్యత నివ్వండి.**

**-పొరపాట్లు చేస్తే సరిదిద్దుకోండి.**

**బాధ్యతగా పనిచేసే వారికి నా మద్దతు**

**-సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు దారుణం.**

**-ఫేక్ న్యూస్ లు వ్యాప్తిపై....**

**ఆధారాలతో ప్రజలకు వాస్తవాలు తెలపండి.**

**-సెకండరీ కేటగిరీలో ఉండడం వల్లనే...ఐసీయూ లాంటి వసతులు మంజూరు కావడం లేదు.**

**-కలిసి పని చేద్దాం...**

**ప్రజలకు మరింత మంచి చేద్దాం: ఎమ్మెల్యే**





గుడివాడ మార్చ్ 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఆరోగ్య గుడివాడ నిర్మాణంలో మనందరం భాగస్వామ్యం అవుదామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజలు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో వైద్య అధికారులు, వైద్యులు, టెక్నీషియన్లు ఇతర సిబ్బందితో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు.వైద్య అధికారులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అందిస్తున్న ,చికిత్సల వివరాలు అందుబాటులో ఉన్న వసతులు,సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఓపి, ఐపీ, సర్జికల్ రికార్డులు పరిశీలించారు.ఓపీ,ల్యాబ్ టెస్టులకు సర్జికల్స్ నిధుల ప్రపోజల్స్ మధ్య భారీ వ్యత్యాసం ఉండటాన్ని గుర్తించి అధికారులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. సర్జికల్స్ నిధుల ప్రపోజల్ మార్పులు చేయాలని సూచించారు.సిటీ స్కాన్ సమస్యను అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా కలెక్టర్ తో మాట్లాడి ఎమ్మెల్యే రాము సమస్యను పరిష్కరించారు.అనంతరం వివిధ విభాగాల వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సామాగ్రి కోసం విభాగాల వారీగా ప్రాజెక్టు ప్రపోజల్స్ రూపొందించాలని సూచించారు.గుడివాడ ఆసుపత్రి సెకండరీ కేటగిరిలో ఉండడంవల్లనే ఐ సి యు, కావలసినంత డ్రగ్ మంజూరు కావడం లేదని వైద్య అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.పొరపాట్లు జరిగితే సరిదిద్దుకోవాలని... బాధ్యతతో పనిచేసే ప్రతి ఒక్కరికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని సమావేశంలో పాల్గొన్న వైద్యులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఇటీవల సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలపై వైద్యులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. ఆ ప్రచారాలు పూర్తి అవాస్తవమని వాస్తవ నివేదికలను వైద్యులు చూపించారు.దుష్ప్రచారాలు చేసే వారిపై పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయాలని సూచించారు. సమస్యలపై వైద్యులు నేరుగా తనను కలవవచ్చని, ప్రజలకు మంచి జరుగుతుందనుకుంటే తాను ఎంతవరకైనా వెళ్లి సమస్యను పరిష్కరిస్తానన్నారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రిలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామన్నారు.గుడివాడ ఆసుపత్రికి సిటీస్కాన్ మంజూరు అయిందని, త్వరలో డయాసిస్ తో పాటుగా ఆధునిక వైద్య సామాగ్రి అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆస్పత్రి సూపరిండెంట్ ఇందిరా దేవి, అభివృద్ధి కమిటీ చైర్మన్ జోన్స్ దయానంద్,జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,చేకూరు జగన్మోహన్రావు , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు, దేవేంద్రుడు, మరీదు కరుణ కుమారి ఆస్పత్రిలోని వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సులు, తదితరులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్‌లో తండ్రీకొడుకుకు చిత్రహింసలు

**మదురై కోర్టు సంచలన తీర్పు**

**- తమిళనాడులో సంచలనంతమిళనాడు,**



నేటి శుభోదయ ::: పోలీస్ స్టేషన్‌లో తండ్రీకొడుకును చిత్రహింసలకు గురి చేసి వారి చావుకు కారణమైన కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. తొమ్మిది మంది పోలీస్ ఆఫీసర్లను దోషులుగా తేల్చింది. ఈ నెల 30న శిక్ష ఖరారు చేయనుంది. ఈ సంచలన ఘటన జూన్ 2020లో తమిళనాడులోని తూత్తుకుడి జిల్లాలోని శాతంకుళంలో జరిగింది. కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ కర్ఫ్యూ వేళ షాపు మూసివేయలేదనే కారణంతో మొబైల్ ఫోన్ షాప్ నడుపుకునే పి. జయరాం (58), అతని కుమారుడు జె. బెన్నిక్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. రాత్రంతా లాకప్‌లో చిత్రహింసలకు గురి చేశారు. అయితే వారిని కొట్టిన దెబ్బలకు స్టేషన్ గోడల మీద రక్తపు మరకలు అయ్యాయి. ఆ మరునాడు ఉదయం లేవలేని స్థితిలో, రక్తమోడుతున్నా తండ్రీ కొడుకులిద్దరినీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ రిమాండ్ కోసం ఆరోగ్యంగా ఉన్నారనే మెడికల్ సర్టిఫికెట్ తీసుకున్నారు. అనంతరం మెజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టారు. ఈ మేరకు మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. ఈ మేరకు వారిద్దరినీ కోవిల్ పట్టి జైలుకు తరలించారు. అయితే ఆ మరునాడే తండ్రి చనిపోయారు. ఒక రోజు తర్వాత కొడుకూ మృతి చెందారు.

### తమిళనాడులో సంచలనం

దీంతో ఈ కేసు తమిళనాడులో సంచలనం సృష్టించింది. పౌరసమాజం ప్రతినిధులు, మీడియా, రాజకీయ నాయకులు ఈ లాకప్‌డెత్ కారకులపై నమోదు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. తొలుత మద్రాస్ హైకోర్టుకు చెందిన మదురై బెంచ్ ఈ కేసును తనంతట తానే విచారణకు స్వీకరించింది. తదనంతరం కేసును సీబీఐకి అప్పగించారు. కేసు నమోదు చేసి సాక్షులను విచారించిన సీబీఐ పలు సాక్ష్యాలను సేకరించింది. సిసి టీవీ ఫుటేజ్ పరిశీలించిన సీబీఐ అధికారులు అసలు ఆ తండ్రీ కొడుకులు కోవిడ్ కర్ఫ్యూ నిబంధనలు కూడా ఉల్లంఘించలేదని, పోలీసులు తప్పుడు కేసు పెట్టారనే విషయం గుర్తించారు తండ్రీ కొడుకులను లాకప్‌లో చిత్రహింసలు పెట్టడానికి వాడిన లాఠీలు, వారి వంటి మీద రక్తం తుడవడానికి వాడిన వస్త్రం మీద ఉన్న డీఎన్ఏ సరిపోల్చారు. బాధితుల ఒంటిపై గాయాలు కూడా చిత్రహింసకు లోనైనట్టు ఉన్నాయి. ముఖ్యంగా అదేరోజు పోలీస్ స్టేషన్‌లో డ్యూటీలో ఉన్న ఒక మహిళా కానిస్టేబుల్ ఈ దారుణాన్ని చూసి కలత చెంది తన సహచర పోలీసులు ఎట్లా ఆ ఇద్దరు అమాయకులను రాత్రంతా బట్టలూడదీసి చిత్రహింసలు పెట్టారో సాక్ష్యం చెప్పింది. మొత్తం పది మంది పోలీసులు ఈ కేసులో నిందితులు కాగా, ఒక పోలీస్ విచారణ జరుగుతుండగానే కోవిడ్‌తో మరణించారు. దీంతో తాజాగా విచారణ చేపట్టిన మధురై కోర్టు బుధవారం తీర్పు వెలువరించింది.

# టాలీవుడ్ హీరోలు.. ఇప్పుడందరికీ ఒకటే స్ట్రాటజీ!




తటాలీవుడ్ హీరోల్లో ఇప్పుడు అనేక మంది తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఓకే చెప్పిన ప్రాజెక్టుల షూటింగ్స్ లో పాల్గొంటున్నారు. ఆయా చిత్రాలు ఇంకా సెట్స్ పై ఉండగానే.. కొత్త ప్రాజెక్టులను కూడా లైన్ లో పెడుతున్నారు. ఇప్పటికే వర్క్ చేస్తున్న సినిమాలు కంప్లీట్ అవ్వగా.. కొత్త చిత్రాలు మొదలు పెడుతున్నారు. అయితే ఆ కొత్త సినిమాలు ఫిక్స్ చేయడంలో ఇప్పుడు టాలీవుడ్ హీరోల్లో చాలా మంది ఒకటే స్ట్రాటజీ ఫాలో అవుతున్నారు. అదేంటంటే.. ఇప్పటికే తమ హిట్స్ అందించిన దర్శకులకు మళ్లీ ఛాన్స్ ఇస్తున్నారు. వారితో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. మరి ఆ హీరోలు ఎవరు? ఏ డైరెక్టర్ ర్ ఆయన హీరోలు వర్క్ చేస్తున్నారు? ముందుగా మెగాస్టార్ చిరంజీవి గురించి చెప్పుకుంటే.. ప్రస్తుతం మన శంకర వరప్రసాద్ గారు మూవీ చేస్తున్న ఆయన.. తన డైరెక్టర్ బాబీతో వర్క్ చేయనున్నారు. ఇప్పటి వారి కాంబినేషన్ లో వచ్చిన వాల్తేరు వీరయ్య సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు మరోసారి వారిద్దరూ జతకట్టారు. త్వరలోనే ఆ సినిమా మొదలుకానుంది. నందమూరి బాలకృష్ణ మరికొద్ది గంటల్లో అఖండ 2 సీక్వెల్ తో రానుండగా.. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో కొత్త మూవీ మొదలుపెట్టారు. ఇప్పటికే బాలయ్యకు వీర సింహా రెడ్డితో సూపర్ హిట్ ను అందించారు గోపీచంద్. ఇప్పుడు మరోసారి ఆయనతో వర్క్ చేసే ఛాన్స్ అందుకున్నారు. రీసెంట్ గా పూజా కార్యక్రమాలు జరిగాయి. మరో సీనియర్ హీరో వెంకటేష్.. ఇప్పుడు మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో బిజీగా గడుపుతున్నారు. ఆ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్న ఆయన.. ఆ తర్వాత F2, F3, సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలతో హిట్స్ అందించిన అనిల్ రావిపూడితో వర్క్ చేయనున్నారు. అయితే మన శంకర వర ప్రసాద్ కూడా ఆయనే తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం పెద్ది మూవీతో బిజీగా ఉన్న రామ్ చరణ్.. ఆ తర్వాత సుకుమార్ తో పనిచేయనున్నారు. ఇప్పటికే వారి కాంబోలో వచ్చిన రంగస్థలం సూపర్ హిట్ గా నిలిచింది. అదే సమయంలో దసరాతో సూపర్ హిట్ ఇచ్చిన శ్రీకాంత్ ఓదెలతో ది ప్యారడైజ్ చేస్తున్నారు నాని. టాక్సీవాలాతో విజయం అందించిన రాహుల్ సాంకృత్యాన్ తో విజయ్ దేవరకొండ ఇప్పుడు మరో మూవీ చేస్తున్నారు. అలా చాలా మంది హీరోలు ఇప్పుడు తమకు విజయం అందించిన దర్శకులతో పని చేస్తున్నారు. అందుకు ముఖ్య కారణం కంఫర్ట్ అని పలువురు చెబుతుండగా.. స్ట్రాటజీ అని మరికొందరు అంటున్నారు. ఏదేమైనా తమకు హిట్స్ ఇచ్చిన డైరెక్టర్స్ తో మళ్లీ సినిమాలు చేస్తున్న ఆయా హీరోలు.. ఎలాంటి విజయాలు అందుకుంటారో చూడాలి.



# చరణ్ తో సుకుమార్ స్టైలిష్ చిత్రమా?

ఆర్సీ 17 సుకుమార్ దర్శ కత్వం లో లాక్ అయిన సంగతి తెలి సిందే. - రంగస్థలం - తర్వాత సుకుమార్ మరోసారి చరణ్ తో ముందు కెళ్తున్నాడు. - రంగస్థలం - బ్లాక్ బస్టర్ అయిన నేపథ్యంలో ఈసారి ఎలాంటి కథాంశంతో ముంద కెళ్తున్నారు? అన్న దానిపై చాలా సందేహాలు న్నాయి. కానీ బలంగా వినిపిస్తోన్న మాట మాత్రం రంగస్థలానికి సీక్వెల్ అనే ప్రచారం తొలి నుంచి జరుగు తోంది. - రంగస్థలం - ప్రీక్వెల్ లేదా? సీక్వెల్ అవ్వొచ్చు అన్నది ఫిలిం సర్కిల్స్ లో సైతం జరుగుతోన్న డిస్కషన్. సుకుమార్ గత సినిమా - పుష్ప కూడా రా అండ్ రగ్గడ్ కాన్సెప్ట్ తో పాన్ ఇండియా కి యనెక్ట్ అవ్వ దంతో? అదే తరహాలోనే ఆర్సీ 17 ఉంటుందని మెగా అభిమానుల్లోనూ డిస్కషన్ జరుగుతోంది. కానీ అసలు సంగతి ఇదీ అంటూ మరో కొత్త వార్త తెరపైకి వచ్చింది. సుకుమార్ ఈ చిత్రాన్ని ఏకంగా ఇంటర్నేషనల్ మార్కెట్ కి కనెక్ట్ అయ్యే పాయింట్ తోనే స్క్రిప్ట్ సిద్ధం చేసాడని వినిపిస్తోంది. గ్లోబల్ స్థాయిలో చరణ్ కు ఉన్న ఇమేజ్ ను బేస్ చేసుకుని కథలో చాలా మార్పులు చేసాడుట. ఈ చిత్రాన్ని తెలుగులోనే కాకుండా ఇంగ్లీష్ లో కూడా తెరకెక్కించాలన్నది సుకుమార్ ప్లాన్ గా లీకైంది. హాలీవుడ్ రేంజ్ లో సుకుమార్ ప్లానింగ్ ఉందని ఆయన సన్నిహితుల నుంచి తెలిసింది. లెక్కలు మాష్టారు ఓ యూనిక్ పాయింట్ తో స్టైలిష్ గా కథని మలిచారుట. చరణ్ రోల్ చాలా స్టైలిష్ గా కొత్తగా ఉంటుందిట. పునర్నవి ఈ సినిమా షూటింగ్ కూడా విదేశాల్లో ఎక్కువగా జరుగు తుందని..దీనిలో భాగంగా ఆస్ట్రేలియాలో మేజర్ పార్ట్ షూటింగ్ ప్లాన్ చేస్తున్నారుట. ఈ కథకు ఎలాంటి పీరి యాడిక్ టచప్ ఉండదంటున్నారు. మొత్తానికి ఈ ప్రచా రం లో నిజమెంతో గానీ సుకుమార్ ప్లానింగ్ మాత్రం నెక్ట్స్ లెవల్లోనే కనిపిస్తోంది. ప్రధానంగా చరణ్ గ్లోబల్ ఇమేజ్ ని బేస్ చేసుకుని రాస్తోన్న కథగా తెలుస్తోంది. - ఆర్ ఆర్ ఆర్ - సినిమా తర్వాత రామ్ చరణ్ కు హాలీవుడ్ డైరెక్టర్లు సినిమా ఆఫర్ చేసిన సంగతి తెలిసిందే. కానీ చరణ్ మాత్రం సున్నితంగా వాటిని తిరస్కరించాడు. తానేం చేసినా మాతృభాష నుంచే అంటూ వెనక్కి తగ్గాడు. ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా సుకుమార్ శిష్యుడు బుచ్చి బాబు - పెద్ది - చిత్రాన్ని తెరకె క్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా భాగం షూ టింగ్ పూర్తయింది. డిసెంబర్ ముగిం పుకల్లా క్లైమాక్స్ కు చేరుతుంది. అటుపై పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభమ వుతాయి. సినిమా రిలీజ్ తేదీని కూడా ప్రకటి ంచిన సంగతి తెలి సిందే. మార్చి 27న పాన్ ఇండి యాలో రిలీజ్ చేయ నున్నారు. అనంతరం సుకు మార్ ప్రాజెక్ట్ గురించి మరి న్ని విషయాలు తెలిసే అవకాశం ఉంది.




# అవార్డ్స్ ఫంక్షన్ లో రకుల్.. ట్రెండీ లుక్ లో దర్శనమిస్తూ..

రకుల్ ప్రీత్ సింగ్.. తెలుగు, తమిళ, కన్నడ,హిందీ భాషల్లో పేరున్న హీరోయిన్.. పాకెట్ మనీ కోసం సినిమాల్లోకి వచ్చి అదే తన వృత్తిగా మార్చుకుంది.. అలా 2009లో వచ్చిన కన్నడ గిల్లి సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది రకుల్ ప్రీత్ సింగ్. ఈ సినిమాలో అనిత అనే పాత్రలో మెరిసింది.ఆ తర్వాత కెరటం అనే సినిమాతో టాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చింది.అయితే రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ అవార్డ్స్ ఫంక్షన్ లో తన అందంతో అందరిని అట్రాక్ట్ చేసింది. తాజాగా ఓ అవార్డ్స్ ఫంక్షన్ లో పాల్గొన్న రకుల్ ప్రీత్ సింగ్ తన డ్రెస్సింగ్ స్టైల్ తో అక్కడున్నవారిని కట్టిపడేసింది.. ఫుల్ లెన్త్ ఫ్రాక్ ధరించిన రకుల్ ప్రీత్ సింగ్.. ఓ అవార్డు అందుకోవడం కోసం వెళ్ళినట్టు అర్థమవుతుంది. అంతేకాదు ఈ అవార్డ్స్ ఫంక్షన్లో రకుల్ ప్రీత్ సింగ్ అవార్డు అందుకున్న ఫోటో కూడా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. విషయంలోకి వెళ్తే.. రీసెంట్గా రకుల్ ప్రీత్ సింగ్.. అజయ్ దేవగన్ హీరోగా వచ్చిన దేదే ప్యార్ దే -2 సినిమాలో హీరోయిన్ గా నటించిన సంగతి మనకు తెలిసిందే. ఈ సినిమాలో ఆయేషా అనే పాత్రలో రకుల్ నటించింది.అయితే ఈ సినిమాలో నటించినందుకు గానూ తనకు మొట్టమొదటి అవార్డు వచ్చిందని రకుల్ తన సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని షేర్ చేసుకుంది. అవార్డ్ ఫంక్షన్ కి వెళ్లిన ఫోటోలను షేర్ చేయడమే కాకుండా దేదే ప్యార్ దే -2 సినిమాలోని ఆయేషాకి మొదటి అవార్డు వచ్చింది. ప్రధాన పాత్రలో ఈ సంవత్సరం అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చినందుకు.. ఈ అవార్డు వచ్చిందని థాంక్స్ చెప్తూ లవ్ సింబల్ ని పెట్టి క్యాప్షన్ లో రాసుకువచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ ఫోటోలో రకుల్ ప్రీత్ సింగ్ అందానికి ప్రతి ఒక్కరు ఫిదా కావాల్సిందే అంటూ ఫోటోలు చూసిన నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అంతేకాదు రకుల్ అందానికి ఫైర్ ఎమోజీలను కామెంట్ల రూపంలో తెలియజేస్తున్నారు. రకుల్ వేసుకున్న ఆ డ్రెస్ డిజైన్ అద్భుతంగా ఉండడంతో చాలామందికి ఆ డ్రెస్ తెగ నచ్చేసింది.. దీంతో ఈమె డ్రెస్సింగ్ స్టైల్ పై కూడా కామెంట్లు చేస్తున్నారు.. రకుల్ ప్రీత్ సింగ్ సినిమాల విషయానికి వస్తే.. కెరటం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రకుల్ కి వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమా హిట్ ఇచ్చింది.ఈ సినిమా తర్వాత రకుల్ కెరియర్ పీక్స్ కి వెళ్ళిపోయింది. ఎటు చూసినా సరే వరుస హిట్స్ పడిపోయాయి. అలా తెలుగు , తమిళ, కన్నడ భాషల్లో స్టార్ హీరోయిన్ గా రాణించింది. కానీ ఆ తర్వాత ఈ హీరోయిన్ చేసిన సినిమాలు ఒక్కొక్కటిగా ఫ్లాప్స్ అవుతూ వచ్చాయి. దాంతో సౌత్ ఇండస్ట్రీలో పూర్తిగా అవకాశాలు కరువయ్యాయి. అంతేకాకుండా ఎప్పుడైతే నటుడు,నిర్మాత అయినటువంటి జాకీ భగ్నాని ని పెళ్లాడిందో అప్పటినుండి రకుల్ ఎక్కువగా బాలీవుడ్ ఇండస్ట్రీకే పరిమితం అయిపోయింది. అలా హిందీలో పలు సినిమాలు చేస్తూ రాణిస్తోంది. ఈ మధ్యనే దే దే ప్యార్ దే -2అనే మూవీతో మనల్ని అలరించింది. త్వరలోనే ఈ హీరోయిన్ కొత్త సినిమాలతో కూడా మన ముందుకు రాబోతుంది.ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ చేతిలో ఇండియన్ 3 సినిమా ఉంది.





# నాని సినిమా ముందే ఖర్చీఫ్ వేస్తున్న నెట్ ఫ్లిక్స్..?




న్యాచురల్ స్టార్ నాని సినిమా అంటే చాలు ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ ముందే రైట్స్ కొనేస్తుంది. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న ది ప్యారడైజ్ సినిమాకు భారీ డీల్ సెట్ చేసుకుంది నెట్ ఫ్లిక్స్. నాని సినిమాలు నెట్ ఫ్లిక్స్ లో మంచి వ్యూస్ రాబడుతున్నాయి. అంతేకాదు తన రేంజ్ కి తగిన సినిమాలతో నాని కాన్ స్టంట్ హిట్ మేనియా కొనసాగిస్తున్నాడు. అటు థియేట్రికల్ లో సక్సెస్ సాధిస్తున్న నాని సినిమాలు ఓటీటీ రిలీజ్ తర్వాత డబల్ హిట్ అనిపించుకుంటున్నాయి. ఓటీటీలో రిపీటెడ్ గా చూసేలా నాని సినిమాల కంటెంట్ ఉంటున్నాయి. అందుకే నాని సినిమాలను మిగతా ఓటీటీలు పోటీకి రాకముందే నెట్ ఫ్లిక్స్ ఖర్చీఫ్ వేస్తుంది.

నాని సుజీత్ సినిమా రైట్స్..

ఈ క్రమంలో ది ప్యారడైజ్ సినిమా డిజిటల్ రైట్స్ సొంతం చేసుకుంది నెట్ ఫ్లిక్స్. ఐతే ప్యారడైజ్ మాత్రమే కాదు నెక్ట్స్ నాని చేయబోతున్న సుజీత్ సినిమా రైట్స్ కి కూడా నెట్ ఫ్లిక్స్ భారీ డీల్ ముందు ఉంచిందట. పవర్ స్టార్ తో ఓజీ సినిమా తీసి సక్సెస్ అందుకున్నాడు సుజీత్. అతనితో నాని సినిమా చేయడం ఓ విధంగా ఈ కాంబో క్రేజీగా మారింది. ఐతే ఈ సినిమా జస్ట్ పూజా కార్యక్రమాలు మాత్రమే అయ్యాయి. సెట్స్ మీదకు వెళ్లని ఈ సినిమా డిజిటల్ రైట్స్ ని కూడా నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుందని తెలుస్తుంది. నాని సినిమా ఐతే చాలు బ్లైండ్ గా వెళ్లొచ్చు అని నెట్ ఫ్లిక్స్ ఫిక్స్ అయ్యింది. ఎందుకంటే స్వతహాగా స్టార్ గా ఎదిగిన నాని స్టోరీ సెలక్షన్స్ లో ది బెస్ట్ అనిపించుకుంటూ వస్తున్నాడు. దసరా ముందు వరకు నాని మాస్ సినిమాలు చేయలేడు అనుకున్నారు. కానీ దసరాతో ఊర మాస్ యాంగిల్ తో సూపర్ హిట్ కొట్టాడు. దసరా తర్వాత నాని సినిమాలు చూసే కోణం కూడా మారింది. ఆల్ రౌండర్ గా నాని చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి సందడి చేస్తున్నాయి.

అనౌన్స్ మెంట్ రావడమే ఆలస్యం డిజిటల్ రైట్స్ డీల్ సెట్..

అందుకే నెట్ ఫ్లిక్స్ కూడా నాని సినిమా అంటే చాలు అనౌన్స్ మెంట్ రావడమే ఆలస్యం డిజిటల్ రైట్స్ డీల్ సెట్ చేసుకుంటుంది. సుజీత్ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్తుంది. నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో వెంకట్ బోయినపల్లి ఈ సినిమా నిర్మిస్తున్నారు. సుజీత్ నాని కాంబినేషన్ సినిమాకు మొన్నటిదాకా బ్లడీ రోమియో టైటిల్ ప్రచారంలో ఉండగా లేటెస్ట్ గా గన్స్ అండ్ రోజెస్ అనే టైటిల్ పెట్టే ఆలోచనలో ఉన్నారని తెలుస్తుంది. ఈమధ్య పెద్ద సినిమాలకు సైతం ఓటీటీ రైట్స్ సేల్ అవ్వక నిర్మాతలు, ఓటీటీ సంస్థల మధ్య దూరం పెరుగుతుంది. ఐతే హీరోల ఇమేజ్ లు కొంత ఇంపాక్ట్ చూపిస్తున్నా అసలు నాని సినిమాలు ఇలా సెట్స్ మీద ఉండగానే డిజిటల్ రైట్స్ సేల్ అవ్వడం నాని స్టామినా ఏంటో ప్రూవ్ చేస్తున్నాయి. న్యాచురల్ స్టార్ ఫ్యాన్స్ అయితే ఈ విషయంలో సూపర్ హ్యాపీగా ఉన్నారు.

# వారణాసి కోసం రాజమౌళి అవతార్ స్కెచ్..?







మహేష్ రాజమౌళి ఇద్దరి కాంబినేషన్ లో వస్తున్న వారణాసి సినిమా రీసెంట్ గా వచ్చిన గ్లింప్స్ అదిరిపోయింది. సినిమా గ్లింప్స్ కోసమే రాజమౌళి ఫ్యాన్స్ కి పాస్ పోర్ట్ లు ఇచ్చి ఒక రేంజ్ లో హంగామా చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం సూపర్ స్టార్ ఫ్యాన్స్ తో హుశారెత్తేలా చేశారు. ఐతే వారణాసి గ్లింప్స్ చూసిన ఆడియన్స్ సినిమాపై మరింత అంచనాలు ఏర్పరచుకున్నారు. ఐతే జక్కన్న ప్రతి సినిమా ప్లానింగ్ ఒక రేంజ్ లో ఉంటుంది. సినిమా తీయడం కాదు దాన్ని ఎలా ప్రమోట్ చేయాలో కూడా రాజమౌళికి బాగా తెలుసు.


సెన్సేషన్ గా అవతార్ సీరీస్ లు..

ఈ క్రమంలో రాజమౌళి వారణాసి కోసం అవతార్ ని వాడుకోవాలని చూస్తున్నాడు. జేమ్స్ క్యామెరూన్ డైరెక్షన్ లో అవతార్ సీరీస్ లు సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. అవతార్ 3వ ఫ్రాంచైజ్ అవతార్ 3 ఫైర్ అండ్ యాష్ ఈ నెల 19న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రదర్శనలో వారణాసి గ్లింప్స్ కూడా రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉందట. ఇప్పటికే హాలీవుడ్ మీడియా ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ కథనాలు రాస్తుంది. అవతార్ 3లో వారణాసి గ్లింప్స్ వదులుతున్నారట. దాంతో జేమ్స్ క్యామెరూన్ సినిమాతో పాటు రాజమౌళి వారణాసికి వరల్డ్ వైడ్ గా పబ్లిసిటీ దక్కుతుంది. అవతార్ 3 ప్రదర్శించే ప్రతి స్క్రీన్ లో వారణాసి గ్లింప్స్ వేస్తారా లేదా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది. ఏది ఏమైనా వారణాసికి ఈ రేంజ్ పబ్లిసిటీ అది కూడా టీజర్ కే ఇంత భారీ ప్లానింగ్ ఉందంటే ఇక సినిమాకు రాజమౌళి ఎలాంటి ప్లాన్స్ వేస్తాడన్నది ఊహించడానికే క్రేజీగా ఉంది.

2027 సమ్మర్ రిలీజ్ టార్గెట్ తో

రాజమౌళి అండ్ టీం ఈ సినిమాను అనుకున్న విధంగా పూర్తి చేయా లని చూస్తున్నారు. 2027 సమ్మర్ రిలీజ్ టార్గెట్ తో వారణాసి వస్తుంది. మహేష్ రుద్ర పాత్రలో కనిపిస్తున్న వారణాసి సినిమాలో రాము డిగా కూడా సర్ ప్రైజ్ చేస్తాడని తెలుస్తుంది. వారణాసి సినిమాలో మల యాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు. ప్రియాం క చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు కీరవాణి మ్యూజిక్ అందిస్తు న్నారు. వారణాసి సినిమా నుంచి ఇప్పటికే రిలీజైన సంచారి సాంగ్ ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ తెచ్చు కోగా.. కుంభా పరిచయంగా రిలీజ్ చేసిన సాంగ్ కూడా అదిరి పోయింది. RRR తో ఇంటర్నేషనల్ ఆడియన్స్ ని మెప్పి ంచిన రాజ మౌళి ఈసారి వారణాసి సిని మాతో హాలీవుడ్ ని షేక్ చేయాలని చూస్తు న్నాడు. RRR తో ఒక సాంగ్ కే అకాడమీ అవార్డ్ రాగా ఈసారి వారణాసి కోసం చాలా పెద్ద స్కెచ్ తోనే వెళ్తున్నారని తెలుస్తుంది.

# 'జైలర్' సీక్వెలా? ప్రీక్వెలా?




సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో %-%జైలర్ 2%-% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తయింది. రజనీకాంత్ సహా ప్రధాన పాత్రలపై కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసారు. అయితే ఈ సినిమా జైలర్ కి సీక్వెల్ అనే ఇంతవరకూ ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో మొదటి భాగంలో కొన్ని పాత్రలు ఎగ్జిట్ అవ్వడం...వాళ్ల స్థానాలను మరో నటులతో భర్తీ చేసినట్లు ప్రచారం జరిగింది. అదనంగా కొత్త స్టార్లు కూడా యాడ్ అయ్యారు. ఎస్. జె సూర్య, మిథున్ చక్రవర్తి కొత్తగా ఎంటర్ అయ్యారు.

వర్త్ వర్మ మళ్లీ దిగాడు:

కానీ తాజా సన్నివేశం చూస్తుంటే %-%జైలర్%-% కి సీక్వెల్ కాదు..ప్రీక్వెల్లా అన్న సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ప్రధానంగా మలయాళ నటుడు వినాయకన్ మళ్లీ ఎంటర్ అవ్వడంతో ఆ డౌట్ రెయిజ్ అయింది. %-%జైలర్%-% క్లైమాక్స్ లో వినాయకన్ నటించిన ( వర్మ) పాత్ర చనిపోతుంది. ఒకవేళ సీక్వెల్ అయితే గనుక చనిపోయిన పాత్ర కొనసాగదు. ప్రీక్వెల్ అయితే ఆ ఛాన్స్ కనిపిస్తుంది. వర్మ పాత్ర గతాన్ని ఇంకా లోతుగా చెప్పడానికి అవకాశం ఉంటుంది. అలాగే జైలర్ లో నటించిన మోహన్ లాల్ పేరు తొలుత ప్రచారంలోకి వచ్చినా? రెండవ భాగంలో ఆయన నటించడం లేదన్న వార్తలు వేడెక్కించాయి.

కొత్త పాత్ర? రీప్లేస్ చేస్తున్నారా:

కానీ తాజాగా మోహన్ లాల్ కూడా షూటింగ్ లో జాయిన్ అయ్యారు. కొత్తగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఓ కామి యో పాత్రకు ఎంపిక య్యారు. బాలయ్య నో చెప్పడం తో అతడి స్థానంలో సేతుపతిని తీసుకున్నారా? ఇది కొత్త పాత్ర? అన్నది క్లారిటీ లేదు. శివ రాజ్ కుమార్ కూడా షూట్ లో జాయిన్ అవుతున్నాడు. అలాగే రజనీ గత జీవితాన్ని ఈ కథలో చెప్పబోతున్నారు అన్నది మరో ఆసక్తిర విషయం. దీంతో %-%జైలర్%-% కి ప్రీక్వెల్ అన్న సందేహాలు బలపడు తున్నాయి. మరి ఈ ప్రచారంలో వాస్తవాలు తెలియాల్సి ఉంది. సినిమా మొదలైన నటి నుంచి నెల్సన్ పెద్దగా అప్ డేట్స్ కూడా ఇవ్వలేదు.

రిలీజ్ తేదీ ఇదేనా:

షూటింగ్ విషయాలు కూడా గొప్యంగా ఉంచుతున్నారు. ఓ సందర్భంలో రజనీకాంత్ రిలీజ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది జూన్ లో రిలీజ్ చేస్తామన్నారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రజనీకి సరైన సమాచారం లేకుండా అలాంటి ప్రకటన చేసారని వార్తలొచ్చాయి. కానీ తాజా సమాచారం ఏంటంటే జూన్ 12న చిత్రం రిలీజ్ చేస్తున్నట్లు కోలీవుడ్ మీడియాలో కొత్త కథనాలు ఊపందు కున్నాయి. మరి ఇప్పటికైనా మేకర్స్ అసలు రిలీజ్ వివరాలు వెల్లడిస్తారేమో చూడాలి.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .